# మనం

## అనంతపురం/శ్రీ సత్యసాయి జిల్లా

శుక్రవారం - 25 - ఏప్రిల్ - 2025 : పేజీలు 8


## ఆర్‌డిటి డైరెక్టర్ మోంచో ఫెర్రర్‌కు కృతజ్ఞతలు

➪ ఎమ్మెల్యే టీటీడీ సభ్యులు ఎంఎస్ రాజు



**మడకశిర,ఏప్రిల్ 24, మనంన్యూస్:** రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ డైరెక్టర్ మాంచ్ ఫెర్రర్ కు ఎమ్మెల్యే,టీటీడీ పాలక మండలి సభ్యులు ఎంఎస్ రాజు శుభాకాంక్షలు తెలియజేసారు. జిల్లా కేంద్రమైన అనంతపురంలో వారి నివాసంలో గురువారం ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగాకలిసి శాలువా కప్పి, పూల బొకేనందించి ప్రత్యేక దేన్యవాదాలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కరువు ప్రాంతమైన ఉమ్మడి అనంతపురం జిల్లాల్లో పల్లెలలో నిస్వార్థంగా సేవలందిస్తూ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ మిగతా 2లో

## వైసీపీ హయాంలో సొంత పార్టీ వారికే యంత్ర పరికరాలు వచ్చాయి



గత ఐదేళ్ల వైసీపీ పాలనలో తమ సొంత పార్టీలోని కొందరు రైతులకు మాత్రమే యంత్ర పరికరాలు, ట్రాక్టర్లు వంటివి వచ్చాయని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అర్హులైన ప్రతి రైతుకు యంత్రపరికరాలు అందిస్తున్నామన్నారు. రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయంలో వ్యవసాయ యాంత్రీకరణ పరికరాల పంపిణీ చేపట్టారు. ముందుగా ఎమ్మెల్యే సునీత కార్యాలయం ఆవరణంలో ఉంచిన యంత్రాలను పరిశీలించారు. వాటి పనితీరు గురించి ఆరా తీశారు. అలాగే అవి రైతులకు ఎలా ఉపయోగపడుతాయన్నది కూడా తెలుసుకున్నారు. ఆ తర్వాత వ్యవసాయ అధికారులు శాలువా, గజమాలతో ఎమ్మెల్యే సునీతను ఘనంగా సత్కరించారు. అనంతరం రైతులకు యంత్రాలను పంపిణీ చేశారు. వీటిలో కల్టివేటర్-స్ప్రింగ్, రిజిడ్, స్ప్రింగ్, పవర్ స్ప్రేయర్, వీడర్, టిల్లర్, లెవలింగ్ బ్లేడ్, రోటావేటర్, బండ్ ఫార్మర్, బాటరీ స్ప్రేయర్, సీడ్, ఫెర్టిలైజర్ డ్రిల్ వంటి పరికరాలు ఉన్నాయి.

- ✦ కూటమి వచ్చాకే రైతులందరికీ యంత్రపరికరాలు అందుతున్నాయి
- ✦ వ్యవసాయ యంత్ర పరికరాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత
- ✦ మూడు మండలాల రైతులకు 25లక్షల యంత్ర పరికరాలు పంపిణీ
- ✦ ఉపాధి హామీ ద్వారా వచ్చే పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచన

**అనంతపురం ఏప్రిల్ 24 మనంన్యూస్ :** ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ రాప్తాడు, అనంతపురం రూరల్, ఆత్మకూరు మండలాల్లోని 35మంది రైతులకు 25లక్షల విలువైన పరికరాలు అందించామన్నారు. ఇందులో 13లక్షలు రైతులు చెల్లిస్తే.. 12లక్షలు సబ్సిడీ ఉంటుందన్నారు. గతంలో ఇదే మూడు మండలాల రైతులకు 25లారీల్లో డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందించినట్టు చెప్పారు. గత ప్రభుత్వంలో ఐదు ఎకరాల వరకు మాత్రమే డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందించారని.. అయితే తాము ఈ అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి.. అసెంబ్లీలో చర్చించిన తర్వాత 10ఎకరాల వరకు సబ్సిడీతో డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందించేలా నిర్ణయం తీసుకున్నారన్నారు. అనంతపురం జిల్లా రైతులకు ఏ సమస్య ఉందని చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందిస్తున్నారని.. వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు కూడా మిగతా 2లో



## స్వచ్ఛ ఆంధ్ర రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్




- ▪ స్వచ్ఛ ఆంధ్ర (గ్రామీణ) కార్యక్రమాల అమలులో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అవార్డు అందుకున్న అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్
- ▪ మంగళగిరిలో నిర్వహించిన జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం - 2025 కార్యక్రమంలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అవార్డును రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా అందుకున్న జిల్లా కలెక్టర్

**అనంతపురం,కలెక్టరేట్ ఏప్రిల్ 24 మనంన్యూస్ :** స్వచ్ఛ ఆంధ్ర (గ్రామీణ) కార్యక్రమాల అమలులో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అవార్డును అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అందుకున్నారు. గురువారం అమరావతిపరిధిలోనిమంగళగిరిలో ఉన్న సీకే కన్వెన్షన్ హాల్‌లో పంచా యతీ రాజ్‌శాఖఆధ్వర్యంలో నిర్వ హించిన మిగతా 2లో

## ఉగ్రదాడి మృతులకు ప్రభుత్వ విప్ కాలవ నివాళి



**రాయదుర్గం ఏప్రిల్ 24 మనంన్యూస్ :** జమ్మూకాశ్మీర్‌లోని పెహల్గామ్‌లో ఉగ్రదాడిలో మరణించిన 28మంది భారత పౌరులకు టిడిపి ఘన నివాళి సమర్పించింది. ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అధ్యక్షతన గురువారం రాయదుర్గం పట్టణంలోని ఒకటవ వార్డులో జరిగిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశంలో ఉగ్రదాడిలో మరణించిన వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ మౌనం పాటించారు. భారత పర్యాటకులపై ఉగ్రవాదుల దుశ్చర్యను కాలవ తీవ్రంగా ఖండిం చారు. మృతులకుటుంబాలకుప్రగాఢ సానుభూతిప్రకటించారు. ఇది పిరికి పందేలచర్యగాఆయన అభివర్ణించారు. ఎన్డీయే పాలనలో కాశ్మీర్లో ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించటం, పెట్టుబడులు పెరిగి రాష్ట్ర అభివృద్ధికి అడుగులు పడుతుండటాన్నిజీర్ణించుకోలేనిపాక్ ప్రేరేపిత ఉగ్రవాదులుఈవిధంగా పర్యటకులపై విక్షణా రహితంగా దాడులు చేయటంసహించరాని నేరమన్నారు. భారత్ ఎప్పుడూ ప్రపంచ శాంతినే కోరుకుంటోం దన్నారు. ఉగ్రవాదులు ప్రయోగించిన ప్రతి తూటాకు తగిన సమయంలోభారత్‌తప్పక సమాధానం ఇస్తుందని హెచ్చరించారు.

## పంచాయతీ వ్యవస్థ బలోపేతానికి కృషి చేయాలి

○ 'స్వచ్ఛత "లో శ్రీ సత్య సాయి జిల్లాకు అవార్డు రావడం హర్షనీయం ○ జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్



జిల్లాలో పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం చేయడానికి కృషి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పిలుపునిచ్చారు. అలాగే శ్రీ సత్యసాయి జిల్లాకు స్వచ్ఛ ఆంధ్ర అమలులో రాష్ట్రంలోనే ద్వితీయ స్థానం లో అవార్డు దక్కడం ఎంతో హర్షనీయమని పేర్కొన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలలో భాగంగా గురువారం ఉదయం జిల్లా పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ యంత్రాంగంలో పంచాయతీరాజ్ వ్యవస్థకు ఎంతో ప్రాధాన్యత ఘన చరిత్ర ఉందని పేర్కొన్నారు.

**పుట్టపర్తి, ఏప్రిల్ 24 మనంన్యూస్ :** గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధి కోసం తప్పనిసరిగా గ్రామ సభలను జరపాలని, మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సిద్ధించాలంటే గ్రామ పంచాయతీ వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం బాధ్యత మనందరిపై ఉందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థలో అనేక అంశాలను క్రోడీకరించి ప్రజా సంక్షేమం కోసం సమాజాభివృద్ధి కోసం గ్రామ స్వపరిపాలనలో ప్రజలకు భాగస్వామ్యం కల్పించడానికి అవసరమైన మేరకు సవరణ చేసినట్లు తెలిపారు. దేశంలో ప్రతి సంవత్సరం



మిగతా 2లో

## వైసీపీ హయాంలో సొంత పార్టీ వారికే యంత్ర పరికరాలు వచ్చాయి

ఏది అడిగినా వెంటనే చేస్తున్నారన్నారు. ఉపాధి హామీ ద్వారా పండ్లతోటల పెంపకంతోపాటుపలు రకాల పథకాలు వస్తున్నాయని.. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దీనిని కేవలం డబ్బు కోసం మాత్రమే చూస్తే మీకు ఎలాంటిఉపయోగం ఉండదని.. పండ్ల తోటలను ఆరేళ్లు పోషిస్తే.. ఆ తర్వాత మిమ్మల్ని20 నుంచి 30ఏళ్లు పోషిస్తాయన్నారు. ఇంకా అర్హులైన రైతులందరికీ త్వరలోనే యంత్ర పరికరాలు అందిస్తామని ఎమ్మెల్యే సునీత తెలిపారు.

## ఆర్‌డిటి డైరెక్టర్ మోంచో ఫెర్రర్‌కు కృతజ్ఞతలు

పేదల జీవితాల్లో మార్పు కోసంఆర్‌డిటి చేస్తున్న కృషి ఎంతో అభినందనీయ మన్నార. ఆర్.డి.టి. వ్యవస్థాపకులు స్వర్గీయ విన్సెంట్ ఫెర్రర్ సారథ్యంలో అందించిన సేవలను అయన గుర్తు చేసుకున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని గ్రామాల్లో పేదల కోసం ఆర్.డి.టి. చేపడుతున్న కార్యక్రమాలకు ప్రభుత్వం తరపున తమవంతు బాధ్యతగా సహకారం అందిస్తామని ఎమ్మెల్యే మాంచ్ ఫెర్రర్ కు హామీ భరోసానిచ్చారు.

## స్వచ్ఛ ఆంధ్ర రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్

జాతీయపంచాయతీరాజ్‌దినోత్సవం - 2025 కార్యక్రమంలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అవార్డును రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా జిల్లాకలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అందుకున్నారు.జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఓడిఎఫ్ ప్లస్ కింద స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో పూర్తిస్థాయి నిర్వహించి అన్నింటినీ ఓడిఎఫ్ ప్లస్ మోడల్ గ్రామాలుగా తీర్చిదిద్దడం జరిగింది. స్వచ్ఛ ఆంధ్ర (గ్రామీణ) కార్యక్రమాల నిర్వహణలో ఉత్తమ పనితీరు కనబరిచినందుకు అనంతపురం జిల్లా కలెక్టర్‌కు రాష్ట్రస్థాయిలో ఉత్తమ అవార్డును బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. ఈ మేరకు గురువారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగారాష్ట్రఉపముఖ్యమంత్రిపవన్‌కళ్యాణ్‌చేతుల మీదుగా అనంతపురం జిల్లా కలెక్టర్ ఉత్తమ అవార్డును అందుకున్నారు. అదేవిధంగా శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్.చేతన్ కూడా ఉత్తమ అవార్డును అందుకున్నారు

## పంచాయతీ వ్యవస్థ బలోపేతానికి కృషి చేయాలి

జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం ను జాతీయస్థాయిలో గౌరవ ప్రధాని పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు ఘనంగా నిర్వహిస్తుంటారని, అలాగే రాష్ట్రస్థాయిలలో ఆయా రాష్ట్రాల మంత్రులు, ముఖ్యమంత్రులు జరుపుకుంటారని జాయింట్ కలెక్టర్ తెలిపారు. దేశంలో పంచాయతీరాజ్ సంస్థలను ప్రవేశపెట్టిన మొట్టమొదటి రాష్ట్రం రాజస్థాన్ కాగా రెండవ రాష్ట్రం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమని గుర్తు చేశారు. 73వ రాజ్యాంగ సవరణ ప్రకారం ఏప్రిల్ 24వ తేదీన 1993 నుండి జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నట్లు పేర్కొన్నారు. భారతదేశంలోని అతి ప్రాచీన వ్యవస్థ పంచాయతీ వ్యవస్థ అని గ్రామస్థాయిలో అమల్లో ఉండే అతి ప్రాచీన పాలన వ్యవస్థ పంచాయతీరాజ్ వ్యవస్థ ( ప్రజాస్వామ్య వికేంద్రీకరణ ) అని అన్నారు. ప్రస్తుతం స్థానిక స్వపరిపాలన సంస్థల వ్యవస్థగా గుర్తింపబడింది అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా దేశంలో బాగా వెనుకబడిన గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం విద్య ఆరోగ్యం రవాణా సౌకర్యాలు కుటీర పరిశ్రమలు అనే ఐదు రంగాలకు ప్రాధాన్యం కల్పించడంతో పాటు మూడంచెల వ్యవస్థ ద్వారా ప్రజలకు చేరువగా గ్రామీణ ప్రాంతాలలో సేవలందించడం జరుగుతున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. శ్రీ సత్య సాయి జిల్లాలో పంచాయతీరాజ్ శాఖ తరపున పన్నులు మరియు ఇతర వసూలు 80 శాతం చేసినందుకు అలాగే ఓడిఎఫ్ 100శాతం పంచాయతీ పోర్టల్ లో పరిపాలనపరమైన విషయాలు ఇతర వివరాలు 100శాతం నమోదు చేసినందుకు గాను గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో పురోగతి సాధించినందుకు కృషిచేసిన సంబంధిత శాఖ అధికారులను జాయింట్ కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా పలువురు డివిజనల్ పంచాయతీ అధికారులు ఉప మండల అభివృద్ధి అధికారులు మరియు 18 మంది పంచాయతీ కార్యదర్శులు జిల్లా గ్రామ పంచాయతీ కార్యాలయం ఉద్యోగ సిబ్బంది తదితరులను జాయింట్ కలెక్టర్ ప్రశంసా పత్రాలను అందించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం డివిజనల్ పంచాయతీ అధికారి శివకుమారి, కదిరి డిఎల్‌డిఓ అంజనప్ప, బుక్కపట్నం ఉప మండల అభివృద్ధి అధికారి అశోక్ కుమార్ రెడ్డి, బత్తలపల్లి కృష్ణప్ప తాడిమర్రి విజయ శేఖర నాయుడు ఆగలి పద్మ తదితరులు పాల్గొన్నారు



## జిల్లాలో పదవ తరగతి రీ వెరిఫికేషన్ ఫీజు కట్టించుకోవడంలో నిర్లక్ష్యం..!

### మొదటి రోజే అందుబాటులో లేని రాయదుర్గం ఏపీ మోడల్ స్కూల్ సిబ్బంది




**అనంతపురం క్రైమ్ ఏప్రిల్ 24 మనంన్యూస్ :** రాష్ట్రంలో జరిగిన పదవ తరగతి పరీక్షలలో తప్పిన విద్యార్థులకు ఈనెల 24 నుండి 30వ తేదీ వరకు రీ వెరిఫికేషన్, రీ కౌంటింగ్ చేయడానికి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల లాగిన్ లో విద్యార్థులు రుసుము చెల్లించుకొనే వెసలబాటు ప్రభుత్వం కల్పించింది. ఇదిలా ఉండగా ప్రభుత్వాదేశాలు మాకు ఏమీ పట్టవున్నట్లు మా పాఠశాలకు మాత్రం నేను చెప్పిందే వేదం అన్నచందంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ రెడ్డి మొదటి రోజే నిబంధనలను తుంగలోకి తొక్కి ఆయన అందుబాటులో ఉండకపోను, పాఠశాలలో కంప్యూటర్ ఆపరేటర్లను కూడా అందుబాటులో లేకపోవడంతో విద్యార్థులు పడిగాబులుగాచి వెనుతిరిగారు. ఈతంతుపైస్థానిక ప్రజలు స్పందిస్తూ సదరునిర్లక్ష్యంచూపిన ప్రధానోపాధ్యాయులు అశోక్ రెడ్డిపైచర్యలుతీసుకోవాలనిస్థానిక ప్రజలు కోరారు. వీటి పై జిల్లా విద్యాశాఖ అధికారి స్పందిస్తూ... సదరు ఘటనపై ప్రధానో పాధ్యాయులు అశోక్ రెడ్డికి ఫోన్ ద్వారా పాఠశాలలో అందుబాటులో ఉండిపదవతరగతిరీవెరిఫికేషన్‌రుసుములు కట్టించుకోవాలనితెలియజేశాము. అయిననువారు అందుబాటులోలేకుండాఎక్కడోఉండిసెల్‌ఫోనులో తూతూ మంత్రంగా వ్యవహరిస్తూ నిర్లక్ష్యం చూపిన సదరు ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఆమడగూరు సచివాలయ విధులకు వచ్చిందే లేదు అధికారులు

### - ఆ అధికారి... విధులకు వచ్చిందే లేదు - సచివాలయ అధికారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్



**ఆమడగూరు ఏప్రిల్ 24 మనంన్యూస్ :** ఆమడగూరు, ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలు, సంబంధించిన సలహాలు, రైతులు ప్రజలు కోసం ప్రతి పంచాయతీకి ఒక సచివాలయం ఏర్పాటుచేసి అందులో వెల్ఫేర్ అసిస్టెంట్లను అధికారులను రైతుకు సంబంధించిన, ఆన్లైన్ దరఖాస్తులు మరియు విద్యార్థులకు రైతులకు సంబంధించిన ఆన్లైన్లో కోసం రోజులకొద్దీ అడిగాపులు కాస్తున్నారు విద్యార్థులకు సంబంధించి ఆన్లైన్ దరఖాస్తులు రైతులకు సంబంధించి ఆన్లైన్ దరఖాస్తులు కోసం సచివాల తిరుగుతున్న సచివాలయంలో పనిచేస్తున్నటువంటి అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు రైతులను ప్రజలను చులకనగా చూస్తున్నారు సచివాలయానికి మాత్రం ఇష్టం వచ్చినప్పుడు తలుపులు తీరుస్తున్నారు దీనిపై కలెక్టర్ అధికారులు సచివాలయ ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని ప్రజలకోరుతున్నారు.ప్రజలకుసంబంధించి తదితర మెటీరియల్ ను ప్రభుత్వం సరఫరా చేస్తుంది. అయితేఆమడగూరుమండలంలో లక్షలాది రూపాయలు వెచ్చించి అన్ని హంగులతో సచివాలయం నిర్మించిన అధికారి మాత్రం తమ విధులకు హాజరు కాకుండా ఎప్పుడో ఇష్టం వచ్చినప్పుడు, ఒకసారి చుట్టపు చూపుగా వచ్చి పోతుంటారని ప్రజలుఆరోపిస్తున్నారు. ఉదయం,నుండి సాయం కాలం వరకు రైతులు ప్రజలు పడిగాపులుకాస్తున్న అందుబాటులో ఉండాల్సింది అధికారి ఆ సచివాలయాన్ని ఎప్పుడు తీస్తారో ఎవరికి తెలియదు. సచివాలయధికారి సచివాల య తెరవకొన్న సంతకాలు మాత్రం రిజిస్టర్లో పొందపరచడం విశేషం. సమయపాలన నిర్వ హించి సచివాలయ అధికారులుఅందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పై అధికారులకు ఆమడగూరుమండలప్రజలురైతులు కోరుతున్నారు. అలాగేవిధులకుడుమ్మా కొడుతున్న అమడుగూరు సచివాలయ అధికారి పై చర్యలు తీసుకోవాలని ప్రజలు రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## ఆన్ లైన్ లో ఉచిత డీఎస్సీ కోచింగ్... ప్రారంభించిన రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

### - ఆచార్య యాప్‌తో అభ్యర్థులకు కోచింగ్ - 24 గంటలూ యాప్ ఓపెన్ చేయొచ్చు
### - యాప్‌లో మెటీరియల్స్, నిష్ణాతుల బోధనలు, పాత డీఎస్సీ ప్రశ్న పత్రాలు లభ్యం...



**అనంతపురం ఏప్రిల్ 24 మనం న్యూస్ ప్రతినిధి :** బీసీ స్టడీ సర్కిల్ ద్వారా బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు, ఎస్సీ, ఎస్టీ డీఎస్సీ అభ్యర్థులందరికీ ఆన్ లైన్ ద్వారా ఉచిత డీఎస్సీ కోచింగ్ అందివ్వనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఇందుకోసం శ్యామ్ ఇన్ స్టిట్యూట్ ఆచార్య యాప్ ను రూపొందించడం జరిగిందన్నారు. ఈ యాప్ ద్వారా 24 గంటల పాటుఉచితశిక్షణాకార్యక్రమం నిర్వహించ నున్నట్లు వెల్లడించారు. గురువారం రాష్ట్ర సచివాలయం లోని తన ఛాంబర్‌లో ఆన్ లైన్ ఉచిత డీఎస్సీ కోచింగ్ ను మంత్రి సవిత ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని సీఎం చంద్రబాబు నాయుడు నెరవేర్చుతూ, 16,347 టీచర్ పోస్టుల భర్తీకి ఇటీవలే నోటిఫికేషన్ విడుదల చేసిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు.తమ తెలుగుదేశం కూటమి అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ నిర్వహణ ఫైల్ పై సీఎం మొదట సంతకం చేశారన్నారు. డీఎస్సీ ద్వారా అత్యధిక ఉపాధ్యాయ పోస్టులు బీసీ అభ్యర్థులే సాధించాలన్న లక్ష్యంతో బీసీ సంక్షేమ శాఖ ద్వారా ఉచిత కోచింగ్ సెంటర్లు ప్రారంభించామన్నారు. 26 జిల్లాల్లోనూ బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్లు నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కేంద్రాల ద్వారా బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు, ఎస్సీ, ఎస్టీ డీఎస్సీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందజేశామన్నారు. ఈ శిక్షణా కాలంలో నెలకు రూ.1500ల స్టయిఫండ్ తో పాటు మరో రూ.1000ల పుస్తకాల కొనుగోలుకు అందజేశామన్నారు.

ఆన్ లైన్ కోచింగ్ కు అందరూ అర్హులే...ఆఫ్ లైన్ లో కోచింగ్ పొందలేని గృహిణులు, సుదూర ప్రాంతవాసులు, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో చిన్న చిన్న ఉద్యోగాలు చేసే వారితో ఆర్థికంగా ఉన్న వెనుకబడిన వారికి లబ్ధి కలిగే ఆన్ లైన్ కోచింగ్ ప్రారంభించినట్లుమంత్రిసవిత తెలిపారు. దరఖాస్తు చేసుకున్న బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులందరికీఉచితకోచింగ్అందజేస్తామన్నారు. ప్రస్తుతం 3,189 దరఖాస్తులొచ్చా యన్నారు దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఆన్ లైన్‌ద్వారాడీఎస్సీఉచితకోచింగ్ అంద జేస్తామన్నారు.

ఆచార్య యాప్ ద్వారా కోచింగ్..కాకినాడకు చెందిన శ్యామ్ ఇన్ స్టిట్యూట్ ద్వారా ఆన్ లైన్ డీస్సీ కోచింగ్ ఇవ్వనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఇందుకోసం శ్యామ్ ఇన్ స్టిట్యూట్ ఆచార్య పేరుతో యాప్ ను రూపొందించారన్నారు. ఈ 24 గంటలూ పనిచేయడంతో పాటు అభ్యర్థులు రోజులు ఎన్ని పర్యాయాలైనా యాప్ ను ఓపెన్ చేసేలా రూపొందించామన్నారు. ఈ యాప్ లో నిష్ణాతులైన అధ్యాపకుల బోధనలు, అన్ని సబ్జెక్టులకు చెందిన మెటీరియళ్లు, పాత డీఎస్సీ ప్రశ్న పత్రాలు అందుబాటులో ఉంటాయన్నారు. యాప్ చార్ట్ బాక్స్ రూపొందించామని, ఆ బాక్స్ లో సబ్జెక్టులకు సంబంధించిన ప్రశ్నలు తెలిపితే తక్షణమే సిబ్బంది స్పందించి సమాధానాలు తెలుపుతారన్నారు. టెక్నికల్ సమస్యల పరిష్కారానికి సంబంధించి ప్రతి జిల్లాకు ఇద్దరిని నియమించామన్నారు. ఆ ఇద్దరితో వాట్సాప్ గ్రూప్ రూపొందించామన్నారు. టెక్నికల్ సమస్యలు ఆ గ్రూప్ లో చెబితే, వారు పరిష్కరిస్తారని మంత్రి సవిత వెల్లడించారు.

ఆఫ్ లైన్ శిక్షణ పొందిన వారికీ ఆన్ లైన్ శిక్షణ.ఆన్ లైన్ డీఎస్సీ కోచింగ్ కు ఆఫ్ లైన్ ద్వారా శిక్షణ పొందిన డీఎస్సీ అభ్యర్థులే అర్హులేనని మంత్రి సవిత వెల్లడించారు. మెగా డీఎస్సీ పోస్టుల భర్తీలో అత్యధిక మంది బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు విజయం సాధించడమే లక్ష్యంగా శిక్షణ అందిస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.అంతేకాక అత్యధిక ఉపాధ్యాయ పోస్టులు సాధించాలని మంత్రి ఆకాంక్షించారు. అంతకుమునుపు జరిగిన కార్యక్రమంలో డీఎస్సీ అభ్యర్థులతో మంత్రి సవిత తమ సెల్ ఫోన్లలో శ్యామ్ ఇన్ స్టిట్యూట్ ఆచార్య యాప్ ను డౌన్ లోడ్ చేయించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ, డైరెక్టర్ మల్లికార్జున, అడిషనల్ డైరెక్టర్ చంద్రశేఖర్ రాజు, జేడీ తునాజరాణి, శ్యామ్ ఇన్ స్టిట్యూట్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మూ కాశ్మీర్ ప్రహల్గాలో ఉగ్రవాదులు దాడి అమానుషం

- మార్కెట్ యార్డు డైరెక్టర్ మీనాక్షి ముద్దరాజు



**రొళ్ళ, ఏప్రిల్ 24,మనంన్యూస్:** గత మూడు రోజుల క్రితం జమ్ముకాశ్మీర్ లోని ప్రహల్గమ్‌లో ఉగ్రవాదుల దాడుల్లో 25మంది మరణించడం అమాను షమని బిజెపి సీనియర్ నాయకులు మడకశిర మార్కెట్ యార్డు కమిటీ డైరెక్టర్ మీనాక్షి ముద్దరాజు తీవ్రంగా ఖండించారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రత్యేక చొరవతో 370రద్దు చేసిన తర్వాత భూతల స్వర్గాన్ని తలపించే ఆ ప్రాంతంలో ప్రశాంత వాతావరణం నెలకున్న నేపథ్యంలో పర్యాటకుల విహార యాత్రలకు ఎక్కువ సంఖ్యలో రావడంతో ఆ ప్రాంతానికి చెందిన యువతకు ఉపాధి కల్పిస్తున్న విషయం తెల్సిందేనన్నారు.ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా ఉన్న భారతదేశంను చూసి ఓర్వలేని ఉగ్రమూకలు ఇలాంటి దాడులకు పాల్పడటం క్షేమించరానిదన్నారు. ఏది ఏమైనను ఇలాంటి దుర్ఘటన సంఘటలను భారత దేశం చూస్తూ ఊరుకోదని డైరెక్టర్ మీనాక్షి ముద్దరాజు హెచ్చరించారు.

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన ర్యాలీ



**మడకశిర, ఏప్రిల్ 24,మనంన్యూస్:** మడకశిర మండలం, పంచాయతీ కేంద్రమైన ఆమిదాలగొందిలో గురువారం ప్రకృతి వ్యవసాయం పట్ల అవగాన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రకృతి వ్యవసాయం గురించి నినాదాలు చేస్తూ గ్రామాలలో ప్రదర్శన చేపట్టారు. ముఖ్యంగా ఆమిదాలగొంది యూనిట్, హెచ్ఆర్ పాలెం, ఈ రామగిరి గ్రామాలలో ర్యాలీలు నిర్వహిం చారు. ర్యాలీ సందర్భంగా గ్రామ ప్రజలకు, రైతులకు ప్రకృతి వ్యవసాయం, ఏటీఎం మోడల్, ఏ గ్రేట్ మోడల్ పీఎండీఎస్ గురించి స్పష్టంగా వివరిస్తూ అవగాహన కల్పిం చారు.ఐసిఆర్పీలు ర్యాలీలో చురుకుగా పాల్గొని విజయ వంతంచేసారు. ర్యాలీతో పాటుగా ఛాంపియన్ ఫార్మర్స్ కు ఏపీసీన్ఫ్ సిబ్బంది ఘనంగాసన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం ఎంఎంటిఎల్ రమేష్,యూనిట్ఇంచార్జ్‌మంజునాథ్,డిఎంఎంటిఎస్, హెల్త్ అండ్ న్యూట్రిషన్ విభాగంసిబ్బంది,కమ్యూనికేషన్‌విభాగం నుండి మల్లీశ్వరి, కీర్తన పాల్గొన్నారు.



## పదవ తరగతి పరీక్షల్లో సత్తా చాటిన పేదింటి ఆణిముత్యాలు నందుశ్రీ, దర్శిని





**అగలి, ఏప్రిల్ 24 మనం న్యూస్ :** రాష్ట్ర విద్యాశాఖ బుధవారం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మండల పరిధి లోని మధూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరచి సత్తాచాటిన ఆణిముత్యాలు నరసంబుది గ్రామానికి చెందిన పేదింటి నరసమ్మ రుద్రప్ప దంపతుల మనమరాలు శివకుమార్ కుమార్ కుమార్తె నందు శ్రీ 564/600.మార్కులు సాధించిన ఆణిముత్యం.అదే గ్రామానికి చెందిన దేవరాజ్ కుమార్తె దర్శిని 550/600 మార్కులు సాధించిన మరొక ఆణిముత్యం. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ మనలాంటి నిరుపేదలకు ప్రోత్సాహం ఇచ్చి ఆదుకుంటున్న ఆర్ డి టి సంస్థ యొక్క సెట్ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి వారి ప్రోత్సాహంతో నందు శ్రీ మంచి ఇంజనీర్ అవుతానని అన్నారు. దర్శిని మాట్లాడుతూ ఎంబిబిఎస్ సాధించి మంచి డాక్టర్ అవుతానని అన్నారు. ఈ మాటలు విన్న వారిరువురి సంరక్షకులు సంతోషం వ్యక్తం చేస్తూ మాలాంటి నిరుపేద కుటుంబంలో ఇటువంటి ఆణిముత్యాలు జన్మించడం పూర్వజన్మ సుకృతం అని అన్నారు. వారి ఆశయాలు నెర వేర్చుటకు ఎంతటి కష్టాలైనా భరించి వారి ఉన్నత చదువులకు ప్రోత్సాహం అందించడానికి పాటు పడతామని ఈ సందర్భంగా తెలిపారు.

## ఎం. కొత్తపల్లి లో ఘనంగా సత్యసాయిబాబా వర్ధంతి

**గోరంట్ల ఏప్రిల్ 24 మనంన్యూస్ :** గోరంట్ల మండలం మల్లాపల్లి పంచాయతీ ఎం. కొత్తపల్లి మండల్ పరిషత్ ప్రాథమిక పాఠశాలలో భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వర్ధంతి కార్యక్రమం గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్. సూర్యనారాయణరెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వ హించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ సత్యసాయి సేవాదళ్ సభ్యులు, సాయి భక్తులు ఎమ్. వెంకటరెడ్డి బాబా చిత్ర పటానికి పూల మాలలు వేసి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూఅవతార పురుషుడిగా తనను తాను చెప్పుకున్న షిరిడీ సాయి బాబా మరణించిన ఎనిమిదేళ్ళ తర్వాత అంటే 1926 నవంబరు 23వ తేదీన సత్యసాయి బాబా జన్మించారని,ఆయన అసలు పేరు సత్యనారాయణ రాజు. బాబా జన్మించింది గోవర్ధనపల్లి. ఇపుడు అది పుట్టపర్తిగా మారి అంతర్జాతీయంగా ఖ్యాతి గడించిందని,సత్యసాయిజీవితంలోఅనేక వివాదా లు చోటు చేసుకున్నాయి. కానీ... ఆయన మాత్రం ఇవేమీ పట్టించుకోకుండా తన విధులను తాను నిర్వహించుకుంటూ పోయారు. ఫలితంగానే కోట్లాది భక్తులకు ఆధ్యాత్మిక గురువుగా మారారని, కులమతాలకు అతీతంగా భక్తులపై ప్రేమను చూపారని, అందుకే పర్తిసాయి భక్తులలో హిందువ ులతో పాటు ముస్లింలు, క్రిస్టియన్లు ఇలా అనేక మతాల వారు ఉండటం గమనార్హమని,బాబా చిన్న వయసులోనే చాలా అద్భుతాలు చేశాడని, చిన్న



వయసులోనే బాబా అపర మేధావి, సేవాభావం గల వ్యక్తిగా ముద్ర పడ్డారని, అపర మేధావి అయిన బాబాకు నాట్యంలో, సంగీతంలో, రచనలలో మంచి పట్టు ఉందని,బాబా స్వయంగా పాటలు, పద్యాలు రాసి భక్తులను వినిపించాడని, మే 23 1940లో బాబా చేసిన ఓ చర్య వల్ల బాబా తండ్రి బాబాను ఓ అద్వితీయ మహోన్నతుడుగా భావించాడు. బాబా తండ్రి ఓ కర్ర తీసుకొని నీవెవరు అని అడిగాడు. అప్పుడు బాబా తాను షిరిడీ సాయిబాబా ప్రతిరూపాన్ని అని చెప్పాడని,ఆ తర్వాత బాబా తనకు ఎవరితోనూ సంబంధం లేదని చెప్పారని,తాను షిరిడీ సాయికి ప్రతిరూపం అని చెప్పడం, తనకు ఎవరితోనూ సంబంధాలు లేవని చెప్పడంతో ఆయనకు భక్తులు తయారవడం ప్రారంభమైందని,పద్నాలుగేళ్లకే బాబా ఆధ్యాత్మిక మార్గం పట్టారని,ఆ పిమ్మట 1944వ సంవత్స రంలో భక్తులు బాబా స్వగ్రామం పుట్టపర్తిలో ఓ మందిరాన్ని నిర్మించారు. అలా ప్రారంభమైన ఆ చిన్న మందిరం 1950 నాటికి ప్రశాంతి నిల యంగా మారిపోయిందని,ఆ తర్వాత 1954లోనే బాబా చిన్న పాటి గ్రీన్ హాస్పిటల్‌ను పుట్టపర్తిలో నిర్మించారని,1963లో బాబాకు నాలుగుసార్లు గుండెనొప్పి వచ్చింది. ఆ సమయంలో బాబా తాను మరణించాకు కర్ణాటకలో ప్రేమ సాయి అవతారంఎత్తుతానని చెప్పారని,ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది భక్తులను, వేల సేవాకేంద్రాలు, ప్రజలకు నీటి సౌకర్యం కల్పించిన శ్రీ భగవాన్ సత్యసాయి బాబా తాను స్థాపించిన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లోనేమంచానపడి, 28 రోజుల అనంతరం బాబా ఆదివారం ఏప్రిల్ 24న ఉదయం 7.40 నిమిషాలకు నిర్యాణం చెంది కోట్లాది మంది భక్తులను విషాదం నింపారని ఆయన తెలిపారు. అదేవిధంగా ఉపాధ్యాయులు ఇ. సుధాకరరెడ్డి శ్రీ సత్యసాయి బాబా గురించి చక్కగా వివరించి భజన కీర్తనలతో అలరించారు. ఈ కార్యక్రమం లో భాగంగా ఖాజాపురం శ్రీరా ములు బత్తలపల్లి జగన్ మోహన్ విద్యార్థులకు రైటింగ్ పాడ్స్, పెన్స్ అందించివారిభక్తి చాటు కున్నారు. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు రవీంద్రారెడ్డి, శేఖర్ రెడ్డి, రంగస్వామి, మల్లికార్జున, మౌలాలి వెంకటేశప్ప, శ్రీనివాసులు విద్యార్థులు పాల్గొన్నారు. ప్రసాదంగా ఉప్మా, కేసరీబాత్ పంపిణీ చేసారు

## నేడు గుడిబండ శ్రీ తుమ్మల మారమ్మ మరు జాతర మహోత్సవం

**గుడిబండ, ఏప్రిల్ 24,మనంన్యూస్:** నేడు శుక్రవారం మండలకేంద్రమైన గుడిబండ గ్రామ దేవత శ్రీ తుమ్మల మారమ్మ మరు జాతర మహోత్సవం నిర్వహించనున్నట్లు స్థానిక సర్పంచ్ జిబి కరుణాకర్ గౌడ్, దేవస్థానం కమిటీ సభ్యులు,గ్రామస్తులు తెలిపారు. ఇటీవలే అమ్మవారి జాతర హారతి మహోత్సవా లను ఘనంగా నిర్వహించిన విషయం తెల్సిందే. దేవస్థానం ప్రధాన పూజారప్ప తిప్పేస్వామి మాట్లాడుతూ అమ్మవారి మరుజాతర మహోత్సవం సందర్భంగా



నేడుశుక్రవారంఉదయం అమ్మవారికి వివిధ అభిషేకములు, కుంకుమార్చనలు జరిపి, ప్రత్యేక అలంకరణ చేసి మహా మంగళ హారతి, తీర్థ ప్రసాదం వినియోగాంతో,శ్రీతుమ్మలమారమ్మమరు జాతర మహోత్సవంను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున యావన్మంది భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాల్సిందిగా వారు కోరారు.

## హేమావతి శ్రీ సిద్దేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే ఈరన్న

**అమరాపురం, ఏప్రిల్ 24,మనంన్యూస్:** అమరాపురం మండలంలో ప్రసిద్ధి గాంచిన శైవ క్షేత్రమైన హేమావతి శ్రీ హెంజేరు సిద్దేశ్వర స్వామివారిని గురువారం ఉదయం స్థానిక మాజీ ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న దర్శిం చుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపించారు. మహా మంగళ హారతి, తీర్థ ప్రసాదం స్వీకరించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు సిద్ధలింగేశ్వర స్వామి ఆయనకు శాలువా కప్పి, పూల మాలవేసి ఘనంగా సత్కరించారు, ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఉప్పర రంగప్ప, డి. రామేశ్వర, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్‌డిటి సెట్ పరీక్షలను సద్వినియోగం చేసుకోండి

- ఏరియా కోఆర్డినేటర్ ఓబులేసు

**అగలి,ఏప్రిల్ 24 మనంన్యూస్:** ఆర్డిటి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగానే ఈఏడాది కూడా ఆర్‌డిటి సంస్థ పదవ తరగతి పరీక్షలలో 500 పైబడి మార్కులు వచ్చినటువంటి విద్యార్థిని విద్యార్థులకు ఆర్‌డిటి సెట్ ఎగ్జామినేషన్ జరిపే విధంగా సంస్థ నిర్ణయించిందని ఆ సంస్థ కోఆరి నేటర్ ఓబులేసు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నటువంటి విద్యార్థినివిద్యార్థులు అందరూ కూడా ఈ అవకాశాన్ని ఉపయో గించు కోవచ్చునని అన్నారు.ఈ ఆర్టిటి సెట్ ఎగ్జామినేషన్‌లో ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థుల ఫ్యామిలీ సర్వే తర్వాత ఎంపిక చేయడం జరుగు తుంది. ఆరు సంవత్సరాల పాటు కార్పొరేట్ కాలేజీలో విద్య కొనసాగించేందుకు ఆర్‌డిటిసంస్థ అవకాశం కల్పిస్తుంది. ఈ ఆరు సంవత్సరాల కాలంలో కార్పొరేట్ రెసిడెన్షియల్ కళాశాలలో చదువుకోవడానికి ఆడిటి సంస్థయే భరిస్తూ విద్యార్థులు చదువుకోవడా నికి అవకాశం కల్పిస్తుందని అని అన్నారు.కావున శుక్రవారం ఉద యం 10:00 నుంచి అప్లికేషన్స్ రొళ్ళలో ఉన్నటువంటి ఆఫీస్ నందు ఉచితంగా ఇవ్వబడతాయి. విద్యార్థు లు వచ్చేటప్పుడు తప్పకుండా ఆధార్ కార్డు,బియ్యంకార్డు,టెన్త్ క్లాస్ మార్క్స్ లిస్ట్,రెండుఫోటోలు,అలాగేమీ పేరెం ట్‌అమ్మానికాననన్నను కానీ తీసుకొని ఆఫీసు నందు వచ్చి మీ అప్లికేషన్ పూర్తిచేసి ఇచ్చినవారికి ఆర్టిటి హాల్ టికెట్ కూడా ఇవ్వడం జరుగుతుం ది.వీరికిహిందూపురంలో మేనెల 11వతేదీ ఆర్టిటి సెట్ పరీక్షలు నిర్వ హించడం జరుగు తుంది. కావున ఈఅవకాశాన్ని విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవా లని ఆర్ డి టి సంస్థ రొళ్ళ అగలి, ఏరియా టీం లీడర్,కోఆర్డినేటర్ ఓబులేసు కోరారు



## నేడు మడకశిరకు మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి రాక వాయిదా

- శనివారం రాక

**మడకశిర, ఏప్రిల్ 24,మనంన్యూస్:** నేడు శుక్రవారం మడకశిరకు రాష్ట్ర రోడ్డు రవాణా, క్రీడలు, యువజన సర్వీసెస్ శాఖల మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి రాక వాయిదా పడింది. రేపు శనివారం మంత్రి మడకశిరకు వస్తారని ఎమ్మెల్యే వ్యక్తిగత పిఏ రవికుమార్ తెలిపారు. శనివారం మంత్రి మడకశిర పట్టణంలోని ఇండోర్ స్టేడియం ప్రారంభం, మడకశిరకు ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన బస్ లను ప్రారంభిస్తారన్నారు. అంబేడ్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాలు ఏర్పాటుకు శంకుస్థాపన చేయిస్తారన్నారు. మడకశిర ఆర్టీసీ డిపోను సందర్శించడం జరుగుతుందన్నారు. అనంతరం నడకశిర పట్టణంలోని మధుగిరి రోడ్డులో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశంలో పాల్గొంటారని పిఏ వివరించారు.

## 26న అమరాపురం మండల సర్వసభ్యుల సమావేశం

- ఎంపీడీఓ రామారావు



**అమరాపురం,ఏప్రిల్ 24,మనంన్యూస్:** ఇదే నెల 26న శనివారం అమరాపురం మండల సాధారణ సర్వసభ్యుల సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రామారావు తెలిపారు. తనకార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రేపు శనివారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలోని సమావేశ భవనం నందు ఉదయం 10-30 గంటలకు ఎంపీపీ ఈరన్న అధ్యక్షతన జరిగే సమావేశంనకు జడ్పీటీసీ ఎంపీటీసీ,కో అప్షన్ సభ్యులు, సర్పంచులు,తదితర ప్రజాప్రతినిధులు హాజరు కావాలన్నారు. అదేవిదంగా మండలంలోనిఅన్నిశాఖలకు సంబందించిన అధికారులు తమ తమ శాఖలకు సంబందించిన ప్రగతి నివేదికలతో తప్పక హాజరు కావాల్సిందిగా ఎంపీడీఓ రామారావు కోరారు.సమావేశంనకు హాజరు కాని అధికారులు పట్ల జిల్లా కలెక్టర్, జడ్పీ సీఈఓ లకు నివేదించడం జరుగుతుందని అయన తెలిపారు.

## జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం వేడుకలకు హాజరు

- గుడిబండ మేజర్ పంచాయతీ కార్యదర్శి రెడ్డి ప్రకాష్



**గుడిబండ, ఏప్రిల్ 24,మనంన్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో ప్రతిష్టాత్మకంగా విజయవాడలో నిర్వహించిన జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకలకు శ్రీ సత్య సాయి జిల్లా నుంచి, మడకశిర నియోజకవర్గం, గుడిబండ మండలం, మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి రెడ్డి ప్రకాష్ హాజరు కావడం విశేషం.అమరావతి సికె కన్వెన్షన్ హాల్ ఎదురుగాఉన్నడిజిపికార్యాలయం, మంగళగిరిలో నిర్వహించిన జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకల్లో భాగంగా రాష్ట్ర స్థాయి పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకలకు గుడిబండ కార్యదర్శి రెడ్డి ప్రకాష్ పాల్గొనడం పట్ల మండల ప్రజలు తమ హర్షం వ్యక్తం చేసారు.

## డ్రైనేజీ, త్రాగునీటి సమస్య పరిష్కారానికి పనులు ప్రారంభం

**గోరంట్ల ఏప్రిల్ 24 మనంన్యూస్ :** రాష్ట్ర మంత్రి సవితమ్మ ఆదేశాలు మేరకు గోరంట్ల పట్టణంలోని 4వ వార్డ్‌లో స్థానిక టీడీపీ నాయకులు తాగునీరు, డ్రైనేజీ సమస్యలు పంచాయతి సర్పంచ్ సరోజ నాగేనాయక్ ద్రుష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన పంచాయతి సర్పంచ్ సరోజ నాగేనాయక్ వెంటనే డ్రైనేజీ, త్రాగునీటి సమస్య పరిష్కారానికి పనులు ప్రారంభించండి అని పంచాయతీ సిబ్బందికి తెలిపారు.. ఈ కార్యక్రమం లో నాగేనాయక్ , మాజీ కో అప్షన్ మెంబెర్ అజుముతుల్లా, మాజీ డీలర్ వృషభ దేవుడు,చాంద్‌బాషా,మాభాష, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఉగ్రవాదంపై పోరాటంలో కాంగ్రెస్ ఐక్యంగా ఉంది

- కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి




**మడకశిర, ఏప్రిల్ 24,మనంన్యూస్:** జమ్మూకాశ్మీర్ లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించిందని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరా రెడ్డి తెలిపారు. ఢిల్లీలో అఖిలల భారత కాంగ్రెస్ కమిటీ(ఏఐసిసి)కార్యాలయంలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన కాంగ్రెస్ అత్యవసర భేటీ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశంనకు కాంగ్రెస్ అధినేత్రి శ్రీమతి సోనియాగాంధీ, పార్లమెంట్ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ తదితరులు హాజరయ్యారు. మొదట పహల్గాంలో ఉగ్రవాదుల దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన వారి పట్ల రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించి సంతాపం తెలిపారు. వారి పవిత్రమైన ఆత్మకు శాంతి ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించా రు. ఈ సందర్బంగా ఢిల్లీ లో మీడియా సమావేశంలో రఘువీరారెడ్డి మాట్లాడుతూ జమ్మూకాశ్మీర్ లోని పహల్గాం దాడి ఎంతో దారుణమని, దురదృష్టకరమ్మన్నారు. ఏది ఏమైనను ఉగ్రవాదులుపై పోరాటం చేసేందుకు కాంగ్రెస్ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. ఐక్యంగా కలసికట్టుగా కాంగ్రెస్ పార్టీ తమవంతు బాధ్యతగా అన్నివిధాలుగా పోరాటానికి సిద్ధంగా ఉందని రఘువీరారెడ్డి వివరించారు.



## గోరంట్లలో కాఫీ విత్ వైసిపి క్యాడర్ ప్రోగ్రాం



**గోరంట్ల ఏప్రిల్ 24 మనం న్యూస్ :** గోరంట్ల పట్టణం లోని నాలుగవ వార్డ్ లో గురువారం ఉషోదయం -శుభోదయం అంటూ మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ పట్టణం లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి నాలుగవ వార్డ్ పరిదిలో ప్రతి గడపగడపకు వెళ్లి "గుడ్ మార్నింగ్" అని ప్రతి ఒక్కరితో పలకరిస్తూ కాఫీ విత్ వైసిపి క్యాడర్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉషశ్రీ చరణ్ మాట్లాడుతూ... దొంగ హామీలు ఇచ్చే చంద్రబాబును నమ్మొద్దని,సూపర్ సిక్స్ పథకాలు ఇస్తామని అమలుపరచుకుండా కూటమి ప్రభుత్వం ప్రజలకు దగా చేసిందని ప్రతి ఇంటి గడపగడపకు వెళ్లి, అందర్నీ పలకరిస్తూ.....వైసీపీ ప్రభుత్వంలో జగనన్న చేసిన సంక్షేమం గురించి ప్రతి ఒక్కరికి వివరించింది. ఎప్పుడు ఎన్నికలు వచ్చిన కుడా పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, రానున్న రోజుల్లో జగనన్న ప్రభుత్వం వస్తేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమం అనంతరం గోరంట్ల నాలుగవ వార్డ్ పరిదిలోని 240,241,242,243,243, బూత్ లకు సంబందించి మండల కన్వీనర్ మరియు టౌన్‌కన్వీనర్ సమక్షంలో బూత్ కమిటీలు ఏర్పాటు చేసి పలువిభాగాలకు అధ్యక్షులు ఉపాధ్యక్షులను ఎంపిక చేసారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



- దొంగ హామీలు ఇచ్చే చంద్రబాబును నమ్మొద్దు
- సూపర్ సిక్స్ పథకాలు ఇస్తామని అమలుపరచుకుండా ప్రజలకు దగా చేసిన కూటమి ప్రభుత్వం
- పట్టణప్రజలను ఆప్యాయతతో పలకరించిన మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్



## సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

- అనంత మండల టాపర్ గా వి.తరణి



**అనంతపురం, ఏప్రిల్ 24, మనంన్యూస్ :** 2024-2025 విద్యా సంవత్సరంలో నిన్నటి దిననా వెల్లడైన పది ఫలితల్లో అనంతపురం మండలం పాపంపేట జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి వి. తరణి 570 మార్కులు సాధించిన మండల టాపర్ నిలిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ తెలిపారు. ఈ సందర్బంగా పది పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన ఉత్తీర్ణత చెందిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులకు మిఠాయి తినిపించి తమ ఆనందాన్ని ఉపాధ్యాయులతో పంచుకున్నారు. జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యను అభ్యసిస్తూ పట్టుదలతో మార్కులు సాధించి పాఠశాల పేరును, ఉపాధ్యాయుల పేరును కీర్తించే విధంగా కృషి చేసిన ప్రతి విద్యార్థికి అభినందనలు తెలిపారు. తరణితో పాటు ఇతర విద్యార్థులు కూడా సాధించిన అదిలాఖనం 567, వి. మంజుల 562, అబిదా 553, కే.శ్రావణి 551, ఇందుమతి 545, వి.కార్తీక్ 537 సాధించారని తెలిపారు.

## 30న కొత్తపాళ్యంలో శ్రీదేవి గోదదేవి శ్రీ వెంకటేశ్వర స్వామి వార్లకు మహాకుంబాభిషేకం

- ఎమ్మెల్యే టీటీడీ సభ్యులు ఎంఎస్ రాజుకు ఆహ్వానం - దేవాలయం ధర్మకర్త గోవిందరాజు

**రొళ్ల, ఏప్రిల్ 24,మనంన్యూస్:** ఇదే నెల 30న రొళ్ల మండలం, హెూట్టే బెట్ట పంచాయతీ, కొత్తపాళ్యంలోని కొత్త తిరుమలలో నిర్వహించనున్న శ్రీదేవి, గోదాదేవి, శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల మహా కుంబాభిషేకంనకు ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎంఎస్ రాజు ను దేవాలయం ధర్మ కర్త గోవిందరాజులు ఆహ్వానించారు. గురువారం జిల్లా కేంద్రమైన అనంతపురములోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాద పూర్వకంగా కలసి ఆహ్వాన పత్రిక నందించి మహా కుంబాభిషేకంలో పాల్గొనవలసినదిగా కోరారు. ఈ సందర్బంగా ధర్మకర్త మాట్లాడుతూ అదే రోజున సూపర్ స్పెషలిటి అస్పత్రి ఏర్పాటుకు భూమి పూజ కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. తమ ఆహ్వానం మన్నించి మహాకుంబాబిషేకం కార్యక్రమానికి హాజరవుతానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారాన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చంద్రశేఖర్, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.



# కగ్గల్లులో పారిశుద్ధ్య లోపం - డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్తా చెదారం




- మురికి నీరు పైప్ లైన్ లీకేజ్ - కలుషితమవుతున్న నీరు
- మురికి నీటితో నిండిన దుర్వాసన - పొంచి ఉన్న రోగాలు
- కిందిస్థాయి సిబ్బంది నిర్లక్ష్యం - పై అధికారుల పర్యవేక్షణ లోపం

**హిందూపురంఏప్రిల్ 24మనంన్యూస్** : శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం నియోజకవర్గం కగ్గల్లు లో పారిశుధ్య లోపం-డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్తచ దారం.మురికి నీరుపైప్ లైన్ లీకేజ్ కలుషితం అవుతున్న నీరుపొంచి ఉన్న రోగాలుపై అధికారుల పర్యవేక్షణ లోపం. కిందిస్థాయి సిబ్బంది నిర్లక్ష్య కార ణంగా హిందూపూర్ రూరల్ పరిధిలోని కగ్గల్లు గ్రామంలో తీవ్ర అపరిశుభ్రత తాండవిస్తుంది. ఈ సందర్భంగా గ్రామంలో కొన్ని వీధుల్లో ఉన్న డ్రైనేజీలు శుభ్రం చేయకపోవడంతో డ్రైనేజీ నిండా చెత్తా చెదారం ,మురికి నీటితో నిండుకొని దుర్వాసనతో వెదజల్లుతుంది. దీంతో ఈగలు దోమలు ఇతర క్రిమి కీటకాలు వృద్ధి చెంది రోగాలు సోకే ప్రమాదం ఉందని మహిళలు వాపోతు న్నారు. మరి కొన్ని ప్రాంతాలలో డ్రైనేజీలు లేని ప్రాంతాల లో నివాస ప్రాంతాల వ్యర్థపు నీరంతా రోడ్లపై పారుతుండడంతో ఆ ప్రాంతమంతా దుర్వాసన తో వెదజల్లుతూరాకపోకలకుతీవ్రఅసౌకర్యాన్ని కలిగిస్తుంది. గ్రామంలో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంక్ కింది భాగమునపైప్‌లైన్‌లీకేజీఅవుతూ నీరంత కలుషితం అవు తు ంది. అయితే గ్రామం లో నెలకొన్న అపరిశుభ్రత పైప్ లైన్ లీకేజ్ గురించి పట్టించుకున్న నాథుడే లేరని గ్రామంలో ఆరో పణలు వినపడు తున్నాయి. గ్రామంలో ఏ వీధి చూసిన అపరిశుభ్రత, ఏ డ్రైనేజ్ చూసినా మురికి నీటితో దర్శనమిస్తున్నాయి. ఇలా ఉంటే ఇక రావా రోగాలం టూ గ్రామస్తులుప్రశ్నిస్తున్నారు.అపరిశుభ్రత కారణంగా ఇప్పటికే కొంతమంది వృద్ధులు చిన్నారులుకాస్త అనా రోగ్యానికి గురైన వారు స్థానిక హెల్త్ సెంటర్ కు వెళ్లకుండా హిందూ పురంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్‌ఆస్పత్రికివెళుతున్నట్లుగ్రామస్తులు తెలిపారు. జ్వరాలు, దగ్గు, జలుబు వ్యాధులకు గురైన వారు స్థానిక ఆసుపత్రికి వెళ్లడం లేదని తెలిసింది, ప్రజా సమస్యలుఎప్పటికప్పుడుపరిష్కరించాలన్న ఉద్దేశం తో గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేసి తగినంత సిబ్బందినినియమించారు,అయితేగ్రామంలో నెలకొన్న అపరిశుభ్రత గూర్చి ఏ ఒక్క అధికారి కూడా పట్టించుకున్న పాపాన పోలేదు, ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో నెలకొన్న అపరిశుభ్రతనుతొలగించిగ్రామాన్నిపరిశుభ్రత వాతావరణం లోకి తీసు కురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.





# పుస్తకం.. వాస్తవిక నేస్తం : న్యాయవాది రామ్ కుమార్



**అనంతపురం, ఏప్రిల్ 24, మనం న్యూస్ :** సమాజానికి అవసరమైన విలువైన సమాచారం పుస్తకాలలోనే దాగి ఉందని అందుకు ప్రతి ఒక్కరూ విదిగా పుస్తక పఠనం అలవర్చుకోవాలని జిల్లా న్యాయవాది రామ్ కుమార్ పిలుపునిచ్చారు. జన విజ్ఞాన వేదిక నగర కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పుస్తక ప్రదర్శన రెండవ రోజు కార్యక్రమం పిటిసి గ్రౌండ్ ముఖ ద్వారం ముందు కొనసాగింది. ఈ కార్యక్రమానికి హాజరైన రామ్ కుమార్ మాట్లా డుతూ ఒక మహా మేధావి, ఒక మహా జ్ఞాని ఈరోజు మన మధ్యన లేకపో వచ్చు గాని వారు అందించిన మహత్తరమైన సమాచారం పుస్తకాలలో దాగి ఉంటుందని అన్నారు. పుస్తకం ఎప్పుడు ఒక మంచి నేస్తంగా ఉండాలని మన మనసుకు బాధగా అనిపించినప్పుడు మంచి మిత్రులతో మాట కలిపితే ఎలాంటి హాయి నిస్తుందో ఒక పుస్తకాన్ని చదవడం వల్ల కూడా అలాంటి అను భూతి కలుగుతుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. వేసవి సెలవులలో విద్యార్థులు ఆటలతో పాటు పుస్తకాలు చదువుకోవడానికి కూడా సమయాన్ని కేటించాలని అప్పుడే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని జెవివి రాష్ట్ర నాయకులు సాకే భాస్కర్ పేర్కొన్నారు. వ్యాయామం కోసం పిటిసి గ్రౌండ్ కు వస్తున్న నగరవాసులు పుస్తకాలు కొనడానికి ఆసక్తి చూపిస్తున్నారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లోజన విజ్ఞాన వేదిక నాయకులు విరూపాక్షి, వీరరాజు, తిరుపాలు,ప్రసాద్‌రెడ్డి, ముత్యాలు, ఎర్రిస్వామి, రాజశేఖర్ రాజేష్ పాల్గొన్నారు.



# గంగవరంలో మెరిసిన ముత్యం

**బెలుగుప్ప ఏప్రిల్ 24 మనం న్యూస్ :** గంగవరంలో నెట్ ఆఫ్ డ్రిప్ డీలర్ బిక్కి మారుతి ప్రసాద్ కుమారుడు బిక్కి వంశీ పదవ తరగతి పరీక్షల్లో ఆణిముత్యంల మెరిశాడు. అనంతపురంలోని శ్రీ చైతన్య కళాశాలలో పదవ తరగతి చదివేవాడు . నిన్న వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో 600 మార్కులకు 592 మార్కులు సాధించడం జరిగిందని ఆ విద్యార్థి తండ్రి విక్కీ మారుతిప్రసాద్ తెలిపారు. 592 మార్కులు సాధించడంతో గంగవరం గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ముమ్ముందు జరగబోయే పరీక్షల్లో బిక్కీ వంశీ ఉన్నతమైన మార్కులుసాధించాలని గంగవరం గ్రామస్తులు కోరుతున్నారు.

# ఎస్టీయూ మొదటి కార్యవర్గ సమావేశం జయప్రదం చేయండి

– ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు నీలూరు రమణారెడ్డి

**అనంతపురం, ఏప్రిల్ 24, మనంన్యూస్** : శుక్రవారం ఉదయం 9.00 గంటలకు గుత్తి లో పద్మ వాణి పాఠశాల నందు రాష్ట్రోపాధ్యాయ సంఘం మొదటి కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర, జిల్లా బాధ్యులు ,కార్య కర్తలు అధిక సంఖ్యలో ఎస్టీయూ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు, ఎస్టీయూ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు ఎన్.రమణారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ప్రస్తుతం రాష్ట్రంలో ఉద్యోగులు ఉపాధ్యాయులు, ఎదుర్కొంటున్న అనేక అంశాలు, ప్రస్తుతం రాష్ట్రంలో విద్యారంగంలోని పాఠశాలల మనుగడ, ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు రావాల్సిన ఆర్థిక అంశాలను, తదితర అంశాలను చర్చించి తగు కార్యచరణ ప్రణాళికను రూపొందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహా రెడ్డి, రాష్ట్ర నాయకులు రాష్ట్ర అధ్యక్షులు ఎల్. సాయి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎం.రఘునాథరెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ జాఫర్, సహాయ కార్యదర్శి కామ్రేడ్ పి.నారాయణ స్వామి ముఖ్య అతిధులుగా పాల్గొంటారని ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు ఎన్.రమణారెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రామాంజినేయులు, జిల్లా ఆర్థిక కార్యదర్శి జి.ప్రసాద్, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి జి.సూర్యుడు, రాష్ట్ర కార్యదర్శి కె.చంద్రశేఖర్ పాల్గొంటారు. కావున అన్ని మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



# నూతన సిబిఎస్ఈ విద్యావిధానంపై ఓరియంటేషన్



**అనంతపురం ఏప్రిల్ 24 మనం న్యూస్ ప్రతినిధి:** నూతన సి.బి.ఎస్.ఈ. విద్యావిధానం,సిలబస్ ప్రశ్నపత్రం మార్పులపై గురువారం స్థానిక కె.ఎస్.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులకు ఓరియంటేషన్ కార్యక్రమం జరిగింది. ఇంటర్మీడియట్ 2025-26 నుండి అమలు చేయు నూతన సి.బి.ఎస్.ఈ విద్యా విధానము, సిలబస్, ప్రశ్నపత్రం మార్పు మొదలైన వాటిపై ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేయుచున్న రెగ్యులర్, కాంట్రాక్ట్,గెస్ట్ ఫ్యాకల్టీ అధ్యాపకులకు ఆన్‌లైన్ ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఇంటర్మీడియట్ బోర్డు డైరెక్టర్ కృతికా శుక్లా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభోపన్యాసం చేశారు. ఆంగ్లం,తెలుగు హిందీ,ఉర్దూ విషయ నిపుణులతో ఓరియంటేషన్ సాగింది. కార్యక్రమంలో అనంతపురం జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారి ఎం.వెంకట రమణ నాయక్, కళాశాల ప్రిన్సిపాల్ కె.నాగ రత్నమ్మ, ఆంగ్లం సబ్జెక్ట్ కు చెందిన 39 మంది అధ్యాపకులు, తెలుగుకు సంబంధించి 31మంది,హిందీకి సంబంధించి 16 మంది, ఉర్దూకు సంబంధించి ముగ్గురు అధ్యాపకులతో పాటు బోధన సిబ్బంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమం నూతన సంస్కరణలు సిలబస్ పై అవగాహనకు తోడ్పడ గలదన్న అభిప్రాయాన్ని పలువురు వ్యక్తం చేసారు.

# వివాహానికి ఆర్థిక సహాయం అందజేసిన ముంటిమడుగు కేశవరెడ్డి



**గార్లదిన్నెఏప్రిల్ 24 మనం న్యూస్ :** మండలం పాత కల్లూరు గ్రామంలో నివాసముంటున్న కొండమల్లెల తిరుపాలు కుమారుడు గంపయ్య వివాహానికి 10000 రూపాయల ఆర్థిక సహాయన్ని అందజేసిన ముంటిమడుగు కేశవరెడ్డి. ఈ సందర్భంగా శింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యుడు ముంటిమడుగు కేశవరెడ్డి మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల వివాహాలకు ఆర్థిక సహాయం అందించడం ఎంతో సంతోషకరం వారి వైవాహిక జీవితం ఆనందంగా సుఖ సంతోషాలతో ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కల్లూరు సుధాకర్ రెడ్డి. మరియు కల్లూరు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శింగనమలలో టిడిపి సభ్యత్వ కార్డులు పంపిణీ

**సింగనమల ఏప్రిల్ 24 మనం న్యూస్** : సింగనమల మండల కేంద్రంలో రాష్ట్ర తెలుగు దేశం పార్టీ ఆదేశాల మేరకు సింగనమల నియోజకవర్గం శాసన సభ్యురాలు శ్రీ బండారు శ్రావణి శ్రీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డులు కార్యకర్తలకు పంపిణీ చేయడం జరిగినది. దేశవ్యాప్తంగా ఉన్న ఏ రాజకీయ పార్టీ కార్యకర్తకు కల్పించని సముచిత స్థానం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ప్రత్యేక స్థానం కల్పించిందని ప్రత్యేకంగా తెలుగుదేశం పార్టీసంక్షేమనిధినిఏర్పాటుచేసిజాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రధాన కార్యదర్శి శ్రీ నారా లోకేష్ కార్యకర్తల సంక్షేమ నిధి ఏర్పాటు చేసి అనేకమంది చాలామంది కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం జరిగిందిఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత మాజీ కార్యదర్శిమాసూలు చంద్రమోహన్ ఆయకట్టు ప్రెసిడెంట్ సత్యనారాయణ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సి వెంకటేశు నాగముణి,బెస్త పాపన్న. బెస్త శంకర్, మాసుల ప్రకాశ్ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలుపాల్గొన్నారు



## కాశ్మీర్‌లో అసువులు బాసిన కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం అండగా నిలువాలి





**హిందూపురం టౌన్ ఏప్రిల్ 24 మనం న్యూస్:** ఇటీవల రెండు రోజుల క్రితంకాశ్మీర్‌లోజరిగినఉగ్రవాదదాడులనుబిజేపీప్రభుత్వంమత రాజకీయాలను తెరపైకి తెస్తూ వుందని శ్రీ సత్య సాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యం.యచ్.ఇనాయతుల్లా,హిందూపురం కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ యం.ఇ.కిఫాయతుల్లాగురువారంఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారతదేశంలో హిందూ ముస్లిమ్ లు సోదర భావంతో కలసి మెలసి వున్నారని బిజేపీ ప్రభుత్వం ఉద్దేశ్య పూర్వకంగానే హిందూ ముస్లిమ్ లని వేరు చేసి రాజకీయ లబ్ధి పొందడానికి ప్రయత్నిస్తోందని వారు విమర్శించారు. దీనంతకిటి కారణం ఒకటుందని ఇటివల పార్లమెంట్ లో తీసుకొచ్చిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై మైనారిటీ ప్రజలు వ్యతిరేకతను మభ్యపెట్టడానికే ఈ కుటిల ప్రయత్నమని తెలిపారు. జమ్మూకాశ్మీర్ దాడులలో ముస్లిమ్ సోదరులు దాదాపుగా 15 మంది బలైనారని కాని కొంత మంది ఉద్దేశ్య పూర్వకంగా హిందువులపై దాడి చేశారని తప్పుడు వాదనలు వినిపిస్తున్నారని వీటిని ఖండిస్తున్నామని పేర్కొన్నారు.జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి కష్టాల్లో ఆత్మీయంగా ఉండటానికి ప్రతి ఒక్కరికీ మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. దేశం మొత్తం ఒకటిగా ఉండాలని, ఉగ్రవాదం వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.పలు ప్రాంతాల నుండి కాశ్మీర్ సందర్శనకు వచ్చిన వారిలో 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపడం అమానవీయ చర్య అని విచారం వ్యక్తం చేశారు. తీవ్రవాదుల చర్యను తీవ్రంగా ఖండించారు. మరణించిన వారి కుటుంబాలను ఆదుకుని అండగా నిలువాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పదిలో ఉత్తమ ర్యాంక్ సాధించిన రాథోడ్



**చిలమత్తూరు, ఏప్రిల్ 24, మనంన్యూస్:** చిలమత్తూరు మండలం కంబయ్య గారి పల్లి తాండకు చెందిన శ్రీనివాస్ నాయక్ గోవిందమ్మ కుమారుడు శ్రీ వర్ధన్ రాథోడ్ పదవ తరగతి ఫలితాల్లో 585 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నాడు. రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన శ్రీ వర్ధన్ రాథోడ్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ తల్లితండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. బుధవారం విడుదలైన ఫలితాల్లో ఉత్తమ ర్యాంకు సాధించిన శ్రీ వర్ధన్ రాథోడ్ కు పాఠశాల తరపున అభినందనలు తెలిపారు. విజయవాడ శ్రీ చైతన్య కాలేజీలో చదువుతున్న శ్రీ వర్ధన్ రాథోడ్ మరిన్ని ఫలితాలు సాధించి ముందుకెళ్లాలని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## జిల్లా జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ పంచాయతీ కార్యదర్శి అవార్డును అందుకున్న రంగనాథ్



**అగళి,ఏప్రిల్ 24 మనం న్యూస్ :** స్వచ్ఛ ఆంధ్ర (గ్రామీణ) కార్యక్రమాల అమలులో భాగంగా ఇంటి పన్ను తదితర పన్నులను ప్రభుత్వ టార్గెట్ ను అధిగమించి వసూలు చేశి పంచాయతీ కార్యదర్శి రంగనాథ్ ఉత్తమ పనితీరు కనపరిచారు. రంగనాథ్ యొక్క పనితీరును గమనించిన ప్రభుత్వం అతనికి జిల్లా స్థాయిలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ చేతుల మీదుగా ఉత్తమ పంచా యతీ కార్యదర్శి అవార్డును అందించారు.గురువారం సత్యసాయి జిల్లా పరిధి లోని పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం - 2025 కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను గ్రామ పంచాయతీ పరిధిలో పూర్తిస్థాయి నిర్వహించి అన్నింటినీ మోడల్ గ్రామాలుగా తీర్చిదిద్దడం జరిగింది.ఈ మేరకు గురువారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా అగళి పంచాయతీ కార్యదర్శి రంగనాథ్ ఈ ఉత్తమ అవార్డును అందుకున్నారు.

# అనంతలో చిలుకూరి దేవపుత్ర 73వ జయంతి వేడుకలు

### - స్పందన సాహిత్య వేదిక ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర శాస్త్రికి ఘన సన్మానం



**అనంతపురం ఏప్రిల్ 24 మనం న్యూస్ ప్రతినిధి :** దళిత బహుజన కలల సూర్యుడు, ప్రముఖ కథా రచయిత, విశాలాంధ్ర ప్రచురణాలయ స్వర్ణోత్సవ పురస్కార గ్రహీత దివంగత చిలుకూరి దేవపుత్ర 73 వ జయంతిని గురువారం తెలుగు వెలుగు సాహిత్య సామాజిక సేవా సంస్థ వారు స్థానిక విశాలాంధ్ర బుక్ హౌస్ లో నిర్వహించారు.అనంత సాహితీ మిత్రుల సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు కవులు, రచయితలు పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా స్పందన సాహిత్య వేదిక ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ శాస్త్రిని సత్కరించారు. ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆశావాది శశాంక మౌళి, ప్రముఖ రచయిత్రి చిలుకూరి దీవెన, విశాలాంధ్ర బుక్ హౌస్ మాజీ మేనేజర్ చెట్ల ఈరన్న, 100 టిఎంసి రామాంజ నేయులు, తదితర ప్రముఖులు మాట్లాడుతూ దేవపుత్ర చాలా సున్నిత స్వభావియని పేర్కొన్నారు. ముఖ్యంగా దేవపుత్ర విషయానికొస్తే ఆయన నిర్మొహమాటంగా మాట్లాడే మనస్తత్వం గలవ్యక్తియని కొనియాడారు.తాను దళితుల కోసమే రచనలు చేసానని, కులం కనిపించక పోవచ్చు కానీ చావులో బయట పడగలదని ఆయన అంటారని వక్తలు గుర్తు చేశారు. ఆయన రచించిన ఆరు గ్లాసులు, ఏకాకి నౌక చప్పుడు కథలు, పంచమం నవల, బహు ప్రాచుర్యం పొందడం జరిగిందన్నారు. ఆయన చేసిన రచనలకు అనేక బహుమతులు వచ్చాయన్నారు. ఆయన ఎంతోమంది యువ రచయితలను ప్రోత్సహించే వారన్నారు. ఆయన మన మధ్య భౌతికంగా లేకపోయినప్పటికీ ఆయన సాహిత్యం సజీవంగానే ఉంటుందన్నారు. ప్రముఖ కవులు జిరాసం కోశాధికారి మధుర సాయి దేవ పుత్ర పై మంచి కవితను వినిపించారు. డాక్టర్ అంకే రామలింగయ్య తన కమ్మని స్వరముతో దేవపుత్రపై పద్యాన్ని ఆలపించారు.కాగా చిలుకూరి దేవపుత్ర 73వ జయంతిని పురస్కరించుకొని సీనియర్ కవి రచయిత వెన్నెల సాహితీ వేదిక ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ శాస్త్రిని సత్కరించి ఆయన కీర్తిని కొనియాడారు. ఆయన రచించిన రచనలు, ప్రముఖులతో అందుకున్న అవార్డులు, సాహిత్యాన్ని, కవులను ప్రోత్సహించిన తీరును ప్రశంసించారు. చంద్రశేఖర్ శాస్త్రిని ఘనంగా సత్కరించడమే కాక ఆయనకు పుస్తకాలు, జ్ఞాపికను అందించారు. కార్యక్రమంలో తెలుగు వెలుగు అధ్యక్షులు టివి. రెడ్డి, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ గోవింద రాజులు, ఉమర్ అలీషా పీఠం అధ్యక్షులు రియాజుద్దీన్, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షులుఈశ్వరయ్య, నాయకులు సుబ్బరా యుడు, కె.ఎల్.యన్.ప్రసాద్,జె.వి.వి.నాయకులు తిరుపాలు,ప్రముఖనాట్యాచార్యులుకత్తివిజయ్ కుమార్, జయరాములు, హరీష్ ,టి.యన్. రసూల్, మస్తానయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో రాణించిన కాకతీయ విద్యానికేతన్ : విద్యార్థులను సత్కరించిన డీఈవో



**ధర్మవరం ఏప్రిల్ 24 మనం న్యూస్ :** ధర్మవరం పట్టణంలోని కాకతీయ విద్యానికేతన్ విద్యార్థులు పదవ తరగతిలో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులయ్యారు. 68మంది విద్యార్థులకు గాను 68 మంది ఉత్తీర్ణతను సాధించారు. ముఖ్యంగా ఎం. విష్ణు 600 మార్కులకు గాను 595 మార్కులు సాధించి టౌన్ ఫస్ట్ రావడం జరిగింది. ధర్మవరం పట్టణంలోనే కాకుండా శ్రీ సత్య సాయి జిల్లా స్థాయిలో కూడా ఏకైక విద్యాసంస్థగా కాకతీయ విద్యానికేతన్ విజయకేతనం ఎగుర వేసింది.కాగా గురువారం ధర్మవరం పట్టణంలో జిల్లా విద్యాశాఖ అధికారి కిష్టప్ప,మండల విద్యా శాఖ అధికారి రాజేశ్వరిలు అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఘనంగా సత్కరించారు. 595 మార్కులతో యు.విష్ణు ప్రథమ స్థానం సాధించారు. 590 మార్కులతో టి. లిఖిత ద్వితీయ స్థానంలోనూ, 584 మార్కులతో ఎం. హాసిని తృతీయ స్థానం సాధించారు. 583 మార్కులతో జి.సహన నాలుగవ స్థానం, 579 మార్కులతో టీ.కుసుమ ఐదవ స్థానంలో ఉత్తీర్ణులయ్యారు. కాగా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులనుపాఠశాలయాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శెట్టిపి సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

# ఉగ్రదాడి మృతులకు జనసేన నివాళి




**అనంతపురం అగ్రికల్చర్ ఏప్రిల్ 24 మనం న్యూస్ :** జనసేన అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు, జనసేన జిల్లా అధ్యక్షులు టీ.సీ.వరుణ్ సూచనలతో సంతాప దినాలు జనసేన పార్టీ శ్రేణులు సంతాపదినాలను పాటించాయి. గురువారం అనంతపురము మున్సిపల్ కార్యాలయం ఎదుట ఉన్న భారత జెండా సర్కిల్లో నివాళి అర్పించారు. దేశ సమగ్రత, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ప్రజాస్వామ్య విధంగా ఎదుర్కొందాం అని వక్తలు పిలుపునిచ్చారు. ఉగ్ర చర్యలను.. ముష్కర మూకలను ఎన్డీఏ ప్రభుత్వం తుద పెడుతుందని భాగోద్వేగంతో ప్రసంగించారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు శ్పొదిలి బాబురావు, కార్యక్రమాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్, రాయలసీమ కోఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత, జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి, జిల్లా కార్యదర్శిలు సంజీవ రాయుడు, కిరణ్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శులు జయమ్మ, అవుకు విజయకుమార్, నగర ఉపాధ్యక్షుడు జక్కి ఆదినారాయణ, నగర ప్రధాన కార్యదర్శిలు మేదర వెంకటేష్, హిమామ్ హుస్సేన్, పెండ్యాల చక్రపాణి, నగర కార్యదర్శులు విశ్వనాథ్, లాల్ స్వామి, కుమ్మర మురళి, సంపత్, నగర సహాయ కార్యదర్శి నెట్టికంటి హరీష్, ఆకుల ప్రసాద్ వీరమహిళలు అనసూయ, దాసరి సరిత, శైలజ, పార్వతి, నాయకులు చిరు, శ్రీ శ్రీనివాస్, వెంకట సాయి, హిద్దూ, ఆరేటి వంశీ, హరికృష్ణ, నాగరాజు, రమణ, ప్రసాద్, హరి, వంశీ, చిన్న తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కుట్టు మిషన్ శిక్షణా ప్రారంభం



**హిందూపురం ఏప్రిల్ 24 (మనం న్యూస్) :** స్థానిక శాసన సభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు హిందూపురం పట్టణం మేళాపురం నందు ఉన్న మీసేవలో ఉచిత కుట్టుమిషన్ శిక్షణా కార్యక్రమాన్ని మునిసిపల్ చైర్పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ మరియు ఎంఎల్ఏ వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూపురం శాసన సభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ హిందూపురం మహిళలకు ప్రత్యేకంగా 5000 కుట్టు మిషన్ లను దాదాపుగా 10 శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, 90 రోజులలో ఇచ్చే ఉచిత శిక్షణలో 75 శాతం హాజరు ఉంటే ఉచిత కుట్టు మిషన్ ను మరియు సర్టిఫికెట్ ను ఎంఎల్ఏ చేతుల మీదుగా ఇప్పించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ శిక్షణ ద్వారా పేద ప్రజల జీవన ప్రమాణాలు ఉపాధి కల్పన జరిగి కుటుంబ ఆదాయం, మహిళలలో ఆత్మ స్థైర్యం పెరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రహమత్ బీ, ఆర్. సునీత వెంకటేశ్వరరెడ్డి ,నాగమణి, నాగేంద్రమ్మ, , సతీష్ కుమార్, మల్లికార్జున గౌడ్, ఆయుబ్, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళ, రాష్ట్ర అంగన్వాడి కార్యదర్శి వెంకట లక్ష్మీ, ఉభయ జిల్లాలట్రైనింగ్‌భాగస్వామిరవి నాయక్, టి.ఎమ్.సి. గంగులయ్య,టి.ఎల్.ఎఫ్.అధ్యక్షురాలు విజయ లక్ష్మి,టీడీపీనాయకులుదుర్గా నవీన్, కిరోసిన్ బాబు, నాగేంద్ర, నజీర్, అమీన్, భార్గవ్, మెప్మా సిబ్బంది సీ.ఓ.లు,ఆర్పీలుమహిళలుపాల్గొన్నారు.

## రాజీవ్ కాలనీలో ఎమ్మెల్యే ఆదేశాలతో సభ్యత్వ కార్డుల పంపిణీ



**అనంతపురం, ఏప్రిల్ 24 మనం న్యూస్:** అనంతపురం అర్బన్ నందు గల రాజీవ్ కాలనీ పంచాయతీ పరిధిలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు చేసుకున్న టిడిపి కార్యకర్తలకు స్థానిక శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ ఆదేశాల మేరకు, తెలుగుదేశం కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి వచ్చిన సభ్యత్వ కార్డులను టిడిపి ముఖ్య నాయకులు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలకు అందజేశారు. అత్యంత సుందరంగా ఉన్న కార్డులను చూసి కార్యకర్తలు మురిసిపోయారు. పార్టీ పరంగా ఏదయినా పదవి చేపట్టాలన్నా, సభ్యత్వం కార్డు తప్పనిసరిగా ఉండాలని దానితో పాటు 5 లక్షల వరకు ప్రమాద భీమా కూడా కార్యకర్తలకు ఉంటుందని టిడిపి నాయకులు మరియు బూత్ కన్వీనర్లు తెలియజేశారు. సభ్యత్వం చేసుకోవడానికి ఇంకా సమయం ఉందని బూత్ కన్వీనర్ల ద్వారా సభ్యత్వాన్ని తీసుకోవచ్చని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అవుకు హరి, సాదిక్ వలి,శోభా,దాదా పీర్ ,బాబు, ధనమూర్తి ,డిష్ గోపాల్ ,రామకృష్ణ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మడకశిర నియోజకవర్గంలో 4మద్యం షాపులు నిర్వహణకు నోటిఫికేషన్ దరఖాస్తులు ఆహ్వానం

### పిఅండ్ఇ సీఐ సోమశేఖర్



**మడకశిర, ఏప్రిల్ 24,మనంన్యూస్:** మడకశిర నియోజకవర్గంలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్స్ సైజ్ సర్కిల్ పరిధిలోని 4మద్యం షాపులు నిర్వహణకు ప్రభుత్వం నోటిఫికెషన్ విడుదల చేసిందని, కొత్తగా రీ టెండర్ల ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మడకశిర ప్రొహిబిషన్ అండ్ ఎక్స్ సైజ్ సీఐ డి. సోమశేఖర్ తెలిపారు. శుక్రవారం తన కార్యాల యంలో విలేకరులతో అయన మాట్లాడుతూ జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్స్ సైజ్ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు జిఓ నంబర్ 20/2025 మడకశిర నియోజకవర్గంలో నాలుగు మద్యం షాపులు నిర్వహణకు రీ టెండర్ల ద్వారా కొత్తగా దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. మడకశిర మండలం పరిధిలోని షాపు నంబర్లు జిఎస్ 80,81,అమరాపురం మండలంలో షాపు జిఎస్ నంబర్ 84,గుడిబండ మండలం జిఎస్ షాపు నంబర్ 87 కొత్తగా మద్యం షాపులు నిర్వహణకు ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానించేందుకు నోటిఫికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో ఆసక్తి గలవారు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు.ఇదే నెల 24నుంచి మే నెల 3వరకు సాయంత్రం 5 గంటల వరకు ఆన్ లైన్లో కానీ ఆఫ్ లైన్లో దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు.మే 5న ఉదయం 8గంటలకు జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో జిల్లా కలెక్టర్ వారి ఆధ్వర్యంలో లాటరీ పద్దతి ద్వారా షాపులను కేటాయించడం జరుగుతుందన్నారు.కావున ఏమైనా సందేహాలు ఉంటే మడకశిర ప్రొహిబిషన్ అండ్ ఎక్స్ సైజ్ పోలీస్ స్టేషన్ లో సంప్రదించాల్సిందిగా సీఐ సోమశేఖర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శంకర్,వెంకటేశులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పదవ తరగతిలో 590 మార్కులు సాధించిన తలారి భావన : సత్కరించిన ఆర్డీఓ



**ధర్మవరంఏప్రిల్ 24 మనంన్యూస్ :** పదవ తరగతిలో 600 మార్కు లకు గాను 590 మార్కులు సాధించిన తలారి భావనను ధర్మవరం రెవిన్యూ డివిజనల్ అధికారి మహేష్గురువారం సత్కరించారు. పట్టణంలోని నాగార్జున స్కూల్ లో చదివిన తలారి భావన అత్యధిక మార్కులతో ఉత్తీర్ణతను సాధించడం తమ పాఠశాలకు గర్వకారణమని పాఠశాల యాజమాన్యం వారు పేర్కొన్నారు. కాగా భావన తండ్రి తలారి ఆదినారాయణ రెవిన్యూ శాఖలో చిరుద్యోగిగా పనిచేస్తున్నారు. ఈ సందర్బంగా ఆర్డీవో మహేష్ తలారి భావన తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియచేసారు.

## గ్రామీణ ప్రాంతంలో క్రీడా పోటీలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి..

### ప్రతి ఒక్కరిలో క్రీడా స్ఫూర్తి ఉండాలి - క్రికెట్ పోటీల ప్రారంభోత్సవంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

### కనగానపల్లిలో పరిటాల రవీంద్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు ప్రారంభం - 46టీములతో 20రోజుల పాటు క్రికెట్ పోటీలు



**అనంతపురం ఏప్రిల్ 24 మనం న్యూస్ ప్రతినిధి :** గ్రామీణ ప్రాంతాలలో క్రీడా పోటీలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. కనగానపల్లి మండల కేంద్రంలో దివంగత పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను గురువారం ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముందుగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులతో ఎమ్మెల్యే పరిచయ కార్యక్రమం జరిగింది. ఆ తర్వాత క్రికెట్ పోటీలను ఆమె ప్రారంభించారు. మొత్తం 20రోజుల పాటు జరగనున్న ఈ పోటీల్లో 46 క్రికెట్ టీంలు పాల్గొననున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఒక ఆహ్లాదకరమైన వాతావరణం ఉండాలన్న ఉద్దేశ్యంతోనే పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇటీవల ఎక్కడ చూసినా.. పిల్లలు క్రికెట్ ఆడుతూ కనిపిస్తున్నారని.. ఇది ఒక మంచి పరిణామమన్నారు. యువతకు ఖాళీ సమయం దొరికితే సెల్ ఫోన్లకు అతుక్కు పోకుండా.. ఇలా క్రికెట్ వంటి క్రీడలు ఆడితే శారీరక, మానసిక ఉల్లాసం కల్గుతుందని సునీత పేర్కొన్నారు. వివిధ గ్రామాల నుంచి వచ్చే జట్లు టోర్నమెంట్ లో పాల్గొనడం వలన ఒక స్నేహపూర్వక వాతావరణము ఏర్పడుతుందన్నారు. అయితే ఇక్కడ గెలుపు, ఓటములు ముఖ్యం కాదని.. అందరిలో క్రీడా స్ఫూర్తి ఉండాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.



## నియోజకవర్గంలో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపడతాం

### మంత్రి నియోజకవర్గం ఇంచార్జి హరీష్ బాబు



**ముదిగుబ్బ ఏప్రిల్ 24 మనం న్యూస్ :** ధర్మవరం నియోజక వర్గంలో ఎక్కడా నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపడతామని మంత్రి నియోజకవర్గం ఇంచార్జి హరీష్ బాబు అన్నారు. నియోజకవర్గం పరిధిలోని ముదిగుబ్బ మండలంలో ప్రజలు ఇటీవల నీటి ఎద్దడితో తీవ్రంగా బాధ పడుతున్న విషయాన్ని పది రోజుల క్రితం ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి వెళ్ళింది.మంత్రి ఆదేశం మేరకు నియోజకవర్గం ఇన్చార్జ్ హరీష్ బాబు గురువారం ముదిగుబ్బ పంప్ హౌస్ లో ఉన్న మోటర్లు మరమ్మతులు చేయించి నీటి కొరతను తీర్చడం జరిగింది. ఈ సందర్భంగా హరీష్ బాబు అక్కడి పనులను పరిశీలించి నీటి ఎద్దడిని నివారించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కేవలం ఐదు రోజుల వ్యవధిలోనే మోటార్లను మరమ్మత్తు చేయించి నీటీ సరఫరాను పునరుద్ధించడం పట్ల ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. తొలుత హరీష్ బాబు సంబంధిత అధికారులతో సమావేశమై సమస్యలపై చర్చించారు. తదుపరి అధికారులు సమస్యలను వివరిస్తూ రెండు స్పేర్ మోటార్లు అవసరం ఉందని, అంతేకాక 20 లక్షల లీటర్ల నీటి నిల్వ సామర్థ్యం గల కొత్త సంపు నిర్మించాలన్న, లేదా ఐచికంగా సిపిడబ్ల్యూఎస్ పథకం కింద పదిలక్షలలీటర్లసామర్థ్యముగలసంపు అవసరముందని వివరించారు. ఈ ప్రతిపాదనలు విన్న హరీష్ బాబు మంత్రి దృష్టికి తీసుకు వెళ్లగా మండల గ్రాండ్కిందపనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి కార్యాలయ సిబ్బంది, ఆర్డబ్ల్యూఎస్. ఏ.ఈ. ప్రసాద్, ముదిగుబ్బ మండల బీజేపీ అధ్యక్షులు అంజన్ రెడ్డి, నాయకులు గోసాల కృష్ణమూర్తి,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## ఇతర విద్యార్థులకు దీటుగా మానసిక వికలాంగులు, వినికిడి లోపం గల విద్యార్థులు



**ధర్మవరం ఏప్రిల్ 24 మనం న్యూస్ :** మానసిక వికలాంగులు, వినికిడి లోపం గల విద్యార్థులకు శిక్షణ యిచ్చి ఇతరత్ర విద్యార్థులకు దీటుగా తయారు చేయాలని ధర్మవరం ఆర్డీఓ మహేష్ కోరారు.గురువారం సాయంత్రం స్థానిక సాంస్కృతిక కళా మండలిలో సాయి భారతి సేవా సమితి 3వ వార్షికోత్సవ వేడుకల్లో ధర్మవరం రెవెన్యూ డివిజనల్ అధికారి మహేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఆర్డీఓ మహేష్ మాట్లాడుతూ సాయి భారతి సేవా సమితి వారి పాఠశాలలో చదివే మానసిక వికలాంగులు, వినికిడి లోపం గల విద్యార్థులకు శిక్షణ ఇచ్చి వారిని తమ తోటి విద్యార్థులకు దీటుగా ఉండేలా చేయడానికి అనుక్షణం పరితపిస్తున్న సాయి భారతి సేవా సమితి నిర్వాహకులను ఆర్డీఓ అభినందించారు. అలాగే వారికి ప్రభుత్వం తరపున సొంత భవనము నిర్మించు కోవడానికి మునిసిపాలిటీ పరిధిలో వీలయినంత త్వరలో స్థలం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. మానసిక వికలాంగులు, వినికిడి లోపంకు గల కారణాలను తల్లి తండ్రులకు వివరించారు. భవిష్యత్తులో ఈ లోపాలను నివారించుటకు తీసుకోవలసిన ముందు జాగ్రత్త చర్యలను ఆర్డీఓ తెలియజేసారు. కార్యక్రమములో రోటరీ క్లబ్ అధ్యక్షులు జయసింహా, మాజీ అధ్యక్షులు సత్రశాల ప్రసన్న కుమార్,రామకృష్ణ సాంస్కృతిక కళా మండలి ప్రతినిధులు, పిల్లల తల్లి తండ్రులు పాల్గొన్నారు..

## పారిశుద్ధ్య కార్మికులకు ఘన సన్మానం

### కష్టపడి పని చేయండి ప్రజల మన్నలను పొందండి - టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున

**బెలుగుప్ప ఏప్రిల్ 24 మనం న్యూస్ :** కష్టపడి పని చేసి ప్రజల మన్నలను పొందాలని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున సోమవారం మండల కేంద్రంలో పంచాయతీరాజ్ దినోత్సవన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్బంగా మండలంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానం చేశారు. బెలుగుప్ప మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి ఆధ్వర్యంలో పారిశుద్ధ కార్మికులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులు మండలాన్ని పరిశుభ్రంగా ఉంచుతు న్నారని భవిష్యత్తులో కూడా ఇలాగే పనిచేసి గ్రామాలలో అభివృద్ధి లేకుండా చూడాలన్నారు. మీరు సక్రమంగా పనిచేస్తే గ్రామాలలో ఎలాంటి వ్యాధులు గాని రోగాలు గాని రాకుండా ఉంటాయని ఆయన తెలిపారు. భవిష్యత్తులో నీకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నతాము అండగా ఉంటామని ఆయన అన్నారు. ప్రతి ఒక్క పారిశుద్ధ కార్మికుడు సక్ర మంగా పనిచేసే ప్రజల మన్నలను పొం దాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు



మాజీ వైస్ ఎంపీపీ దుద్దేకుంట తిమ్మప్ప, బెలుగుప్ప సర్పంచ్ సా లిబాయి, ఆమె భర్త గంగ్య నాయక్, తెలుగుదేశం పార్టీ నాయకులు అనిల్ స్వామిఅదేవిధంగాపంచాయతీసిబ్బంది సచివాలయ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# స్వచ్ఛాంధ్ర అమలులో అనంతపురం జిల్లా ప్రథమ స్థానం



### జిల్లా కలెక్టర్ ను అభినందించిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

**అనంతపురం, ఏప్రిల్ 24 మనం బ్యూరో** : స్వచ్ఛ ఆంధ్ర (గ్రామీణ) కార్యక్రమాల అమలులో అనంతపురం జిల్లా రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలవడం ఎంతో గర్వకారణమని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ హర్షం వ్యక్తం చేశారు. ఈ ఘనత జిల్లాలో స్వచ్ఛత పట్ల అధికార యంత్రాంగం చూపిన కృషికి, ప్రజల సహకారానికి తార్కాణమని ఎంపీ పేర్కొన్నారు.ఈ గొప్ప విజయానికి శ్రీకారం చుట్టిన జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ ను ఎంపీ హృదయ పూర్వకంగా అభినందించారు. పరిశుభ్రత, పట్టుదల, ప్రగతికి ప్రతీకగా నిలిచిన ఈ పురస్కారం అనంతపురం పరిపాలనకు ఎంతో గొప్ప గుర్తింపుయని ఎంపీ కొనియాడారు.గత కొన్ని నెలలుగా ఓడిఎఫ్ ప్లస్ కింద స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో విజయవంతంగా అమలు చేసి, వాటిని మోడల్ గ్రామాలుగా తీర్చిదిద్దడంలో కలెక్టర్ ఆధ్వర్యంలోని జిల్లా యంత్రాంగం కీలక పాత్ర పోషించిందన్నారు.ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ జిల్లాల జాబితాలో అనంతపురం జిల్లా ప్రథమ స్థానంలో నిలవడంతో పాటు,శ్రీ సత్యసాయి జిల్లా ద్వితీయ స్థానంలో నిలవడం సంతోష దాయకమన్నారు. ఈ పురస్కారాలను రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంగళగిరిలో జరిగిన జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ కార్యక్రమంలో అనంతపురం, సత్యసాయి జిల్లాల కలెక్టర్లకు అందజేయడం అందరికీ గర్వకారణమన్నారు. ప్రభుత్వం చూపిన చొరవ, జిల్లా యంత్రాంగం చేసిన కృషి, ప్రజల భాగస్వామ్యం, కలిసొచ్చిన ఈ విజయమని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.ఈ ప్రోత్సాహం జిల్లాను అభివృద్ధి మార్గంలో మరింత ముందుకు నడిపిస్తుందని ఎంపీ పేర్కొన్నారు..

# వైసిపి పాలనలోనే మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థ..



- జాతీయ పంచాయితీ రాజ్ దినోత్సవంలో జడ్పీ ఛైర్పర్సన్ బోయ గిరిజమ్మ
- ఉత్తమ సేవలు అందించిన ముగ్గురు సర్పంచులు, 29మంది సిబ్బందికి ప్రశాంసా పత్రాలు

**అనంతపురం ఏప్రిల్ 24 మనం న్యూస్ ప్రతినిధి:** గత వైసిపి పాలనలో అప్పటి ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్ రాష్ట్రంలో మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థను తీసుకువచ్చారని జడ్పీ ఛైర్పర్సన్ బోయ గిరిజమ్మ అన్నారు. గురువారం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలోని డి.పి. ఆర్.సి సమావేశ మందిరంలో జరిగిన జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో మెదటగా జిల్లా పరిషత్ కార్యాలయంలోని మహాత్మ గాంధీ విగ్రహానికి అమె పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం డి.పి.ఆర్.సి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జాతీయ పంచాయితీ రాజ్ దినోత్సవ కార్యక్రమం జరిగింది. కాశ్మీర్ ఉగ్రదాడిలో మరణించిన 28మంది భారతీయుల ఆత్మశాంతి కోసం రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులు అర్పించారు. అనంతరం జడ్పీ ఛైర్పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ 73వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయితీరాజ్ వ్యవస్థకు రాజ్యంగ ప్రతిపత్తి కల్పించిన తర్వాత, ఏప్రిల్ 24న అమలులోకి రావడం జరిగింద న్నారు. గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని, గ్రామ పంచాయితీలే ప్రజాస్వామ్యానికి హృదయమని నమ్మి, మన మహాత్మాగాంధీ గ్రామ స్వరాజ్యం ఆలోచనలను మన ముందు ఉంచారన్నారు. 75సంవత్సరాల స్వాతంత్ర్య భారత దేశంలో గ్రామ స్వరాజ్య సాధన దిశగా పయనిస్తున్నామన్నారు., గ్రామాలలో ఏ ఒక్కరు పేదవారిగా మిగలకూడదని, ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేసే ధృడ సంకల్పంతో మాజీ ముఖ్య మంత్రి వై. ఎస్. జగన్ ఈ మూడంచెల పంచాయితీరాజ్ వ్యవస్థను తీసుకొచ్చారన్నారు. గ్రామ స్థాయి వ్యవస్థను బలపరిచే ఆలోచనతో గ్రామ సచివాలయాల వ్యవస్థను మొదలుపెట్టి, ప్రతిశాఖకుఅధికారులనుప్రజలకు అందు బాటులో ఉంచి ప్రజల వద్దకు పాలన అందిస్తూ నిజమైన గ్రామ స్వరాజ్య స్థాపన చేశారన్నారు. అటువంటి సచివాలయ వ్యవస్థను ప్రస్తుత ప్రభుత్వం ప్రజా సంక్షేమ దిశగా కొనసాగించాలని తెలియజేసారు. ఉమ్మడి జిల్లాల అధికారులకు, ప్రజలకు జాతీయ పంచాయితీ రాజ్ దినోత్సవ శుభాకాంక్షలను ఆమె తెలియజేసారు.అనంతరంకార్యక్రమంలో భాగంగా ఉమ్మడి జిల్లాలలో పంచాయితీ రాజ్ వ్యవస్థలో భాగమై ఉత్తమ సేవలు అందించిన ఆవులెన్న, వ్యాసాపురం, గన్నేవారిపల్లి పంచాయితీ సర్పంచులకు, 29 మంది సిబ్బందికి ప్రశంస పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పరిగి జెడ్.పి.టి.సి., జిల్లా ప్రజా పరిషత్ ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి వెంకట సుబ్బయ్య, డి.పి.ఓ కార్యాలయ పరిపాలనాధికారి నాగరాజు, సర్పంచులు, పంచాయితీ రాజ్ అనుబంధ శాఖల అధికారులు, యం.పి.డి.ఓ లు, జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.




# జనసేన కన్నీటి నివాళి...







- ఉగ్రదాడిలో హతమైన పర్యాటకులకు ప్రగాఢ సానుభూతి..
- ఉగ్ర చర్యలను ముష్కర మూకలను ఎన్డీఏ ప్రభుత్వం తుద పెడుతుందని భావోద్వేగా ప్రకటన
- సప్తగిరి సర్కిల్లో మృతుల ఆత్మకు శాంతి కలగాలని కొవ్వొత్తుల ప్రదర్శన..

**అనంతపురం, ఏప్రిల్ 24 మనం న్యూస్** : జమ్మూ కాశ్మీర్ లో ఉగ్రవాదుల దాడిలో హతమైన పర్యాటకులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ జనసేన పార్టీ కన్నీటి నివాళులు అర్పించింది. జనసేన అధ్యక్షులు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్ సూచనలతో నగర పొదిలి బాబురావు అధ్యక్షతన మూడు రోజుల సంతాప దినాలలో భాగంగా రెండవ రోజు గురువారం అనంతపురం మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ఉన్న భారత జెండా సర్కిల్లో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశారు. సాయంత్రం సప్తగిరి సర్కిల్ లో మృతుల ఆత్మకు శాంతి కలగాలని క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. దేశ సమగ్రత.. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ప్రజాస్వామ్య బద్ధంగా ఎదుర్కొంటామన్నారు. ఉగ్రదాడిలో మృతి చెందిన పర్యాటకుల కుటుంబాలకు జనసేన పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఉగ్ర చర్యలను ముష్కర మూకలను ఎన్డీఏ ప్రభుత్వం తుద పెడుతుందని భావోద్వేగా ప్రకటన చేశారు. కార్యక్రమంలో కార్యక్రమాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శిభవానిరవికుమార్,రాయలసీమ కోఆర్డినేటర్పెండ్యాలశ్రీలత,జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి, జిల్లా కార్యదర్శిలు సంజీవ రాయుడు, కిరణ్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి అవుకు విజయ కుమార్,నగరఉపాధ్యక్షుడుజక్కిరెడ్డి ఆదినారాయణ, నగర ప్రధాన కార్యదర్శిలు మేదర వెంకటేష్, హిమామ్ హుస్సేన్, శ్రీ పెండ్యాల చక్రపాణి, నగర కార్యదర్శులు విశ్వనాథ్, లాల్ స్వామి, కుమ్మర మురళి, సంపత్, వల్లంశెట్టి వెంకటరమణ, నగర సహాయకార్యదర్శినెట్టికంటిహరీష్, వీర మహిళలు అనసూయ,దాసరిసరిత,శైలజ,పార్వతి, విజయ దుర్గ నాయకులు చిరు, శ్రీనివాస్, వెంకట సాయి, హిద్దూ, ఆరేటి వంశీ, నాగరాజు, రమణ, శ్రీ ప్రసాద్,హరి,వంశీ, చిన్న తదితరులు పాల్గొన్నారు.

# పివికేకేలో హోండా ఇండియా రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం

### - పాల్గొన్న 2400 మంది విద్యార్థులు



**అనంతపురం, ఏప్రిల్ 24 మనం న్యూస్** : దేశవ్యాప్తంగా సురక్షిత రైడింగ్ అలవాట్లను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో హోండా మోటార్సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా అనంతపురంలోని పీవీకేకే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, బాలాజీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, శ్రీ సాయి వెంకటేశ్వర ఐటిఐ కళాశాలలలో ఒక ఇంటరాక్టివ్ రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో 2400 మంది విద్యార్థులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. యువ రోడ్ యూజర్లకు రహదారి భద్రత విద్యను సులభంగా, ప్రాయోగికంగా, సంబంధితంగా అందించడమే లక్ష్యంగా ఈ కార్యాచరణ చేపట్టబడింది. యువతతో నేరుగా మమేకం కావడం ద్వారా వారి కుటుంబ సభ్యులు, సమాజం అంతటా సురక్షిత రైడింగ్ అలవాట్లను అవలంబించేలా ప్రభావితం చేయవచ్చు. రోడ్ సేఫ్టీ అంశాలపై అవగాహన పెంపొందించేందుకు ప్రమాదాలను ఊహిం చుకునే శిక్షణ, క్విజ్లు, గేమ్స్, హెల్మెట్ వినియోగంపై కార్యకలాపాలు, ఇతర యాక్టివిటీల ద్వారా విద్యార్థులలో చైతన్యం తీసుకువచ్చారు. ఇవి రోడ్డుపై తమ బాధ్యతను అర్థం చేసుకోవడానికి, రహదారి భద్రతా సూత్రాలను నేర్చుకోవడానికి, వాటిని అనువర్తించడానికి సహాయ పడతాయని నిర్వాహకులు తెలిపారు.

# పేద కుటుంబానికి రెండు నెలలకు సరిపడా నిత్యవసరాల పంపిణీ



**అనంతపురం ఏప్రిల్ 24 మనం న్యూస్:** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో ట్రస్టు సభ్యుల సహకారంతో చైర్ పర్సన్ డాక్టర్ ఎస్.నిర్మలమురళి పేద కుటుంబానికి రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులను అందించారు. అనంతపురం నగరంలోని జిల్లా కోర్టుకు ఎదురుగా ఉన్న వీధిలో మురళి అనే వ్యక్తి మోటర్ల మెకానిక్ పనిచేస్తూ జీవనం సాగించేవాడు. ఇతనికి భార్య లక్ష్మి, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. ఇద్దరు ఆడపిల్లలకు పెళ్లిళ్లు పూర్తిచేసి, మెకానిక్ గా జీవనం సాగిస్తున్నారు. సంవత్సరం క్రితం తాడపత్రి ప్రాంతంలో మోటర్ మెకానిక్ పని చేసి తిరిగి ప్రయాణంలో వస్తుండగా కారు ఢీకొని ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో మురళి కుడికాలు నాలుగు భాగాలుగా విరిగింది. ఇతను షుగర్ వ్యాధితోను బాధపడుతుండేవాడు. ఈ నేపథ్యంలో ఎటు కదలలేని పరిస్థితిలో మంచానికి పరిమితమయ్యాడు. భర్త పరిస్థితిని చూసి భార్య లక్ష్మి ఇళ్లల్లో పనిచేస్తూ భర్తను పోషిసస్తోంది. మురళి వైద్య ఖర్చులకు నెలకు దాదాపు రూ.5 వేల నుంచి రూ.8 వేల ఖర్చు అవుతుంది. మందులు వాడటానికి కూడా డబ్బులు లేని దీనస్థితిలో ఉంటున్నారు. ఆర్థిక ఇబ్బందులతోసతమతమవుతున్నారు.ఈవిషయాన్ని గమనించిన నిర్మలమురళి వారికి సహాయం అందించారు. రెండు నెలలకు సరిపడా 35 రకాల నిత్యవసర సరుకులు, ఒక బియ్యం ప్యాకెట్ తో పాటు మురళి పడుకోవటానికి వీలుగా ఎయిర్ బెడ్ ను అందించారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు సహాయం చేయాలని కోరారు. దీనస్థితిలో ఉన్న మురళి కుటుంబానికి మరింత మంది దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని కోరారు.కార్యక్రమంలోట్రస్ట్ సభ్యులు సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ జగన్‌ను కలిసిన బండి కిరణ్



**అనంతపురం, ఏప్రిల్ 24 మనంన్యూస్** : మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గురువారం తాడేపల్లిలోని వైసీపీ క్యాంపు కార్యాలయంలో వైసీపీ రాష్ట్ర పంచాయతీ విభాగం కార్యదర్శి బండి కిరణ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైసీపీ రాష్ట్ర పంచాయతీ విభాగం కార్యదర్శిగా తాను తొలిసారిగా ఎన్నికయ్యానని, తన ఎన్నికకు సహకరించిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే రాబోయే ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి రావడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.